E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 169 (కాంప్లిమెంటరీ కాపీ) 13-4-2024 పేజీలు : 14

Digital Edition






12లో

## వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మారేపల్లి సుధీర్ కుమార్

పార్టీ నేతలతో చర్చించి ఖరారు చేసిన కెసిఆర్

# ధాన్యం కొనుగోళ్లు పక్కాగా సాగాలి

- ధరలు తగ్గించి, తరుగు పేరుతో మోసం చేస్తే చర్యలు
- రైతులను మోసం చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- మంచినీటి సరఫరాలో నియంత్రణ పాటించాలి
- ఎక్కడికక్కడ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి
- సాగర్ డెడ్ స్టోరేజ్ నుంచి నీటిని పంపింగ్ చేయండి
- సింగూరు జలాలను కూడా వినియోగించుకోవాలి
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

12లో





వివరాలు 2లో..

## కేసిఆర్‌తోనే పూలే, అంబేడ్కర్ ఆశయాల సాధన

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

దళిత, బహుజనల నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరణలో చేసి చూపెడుతున్నది కేవలం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రమే అని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.



## బీఆర్ఎస్‌ను ఖతం చేయాలనే కుట్ర..

వివరాలు 2లో..

రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఅర్ఎస్ ప్రభుత్వమే. మనం పదేళ్లు పాలించినం..వాళ్లు వచ్చి నాలుగు నెలలు కాలేదు. ప్రభుత్వ ంపై అప్పుడే వ్యతిరేకత పెరిగింది. కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయితదని మాజీ మంత్రి హరీశ్ రావ హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికలపై శుక్రవారం కొండ భూదేవి గార్డెన్‌లో సిద్దిపేట పట్టణ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.



## పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఏవీ

జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి


వివరాలు 2లో..

## భాజపాకి ఓటు అడిగే హక్కు లేదు

ఈడీ, సీబిఐ దాడులు చేయిస్తున్నారు
చేనేతలకు కేంద్ర ప్రభుత్వం మొండిచేయి
14న దీక్షకు దిగనున్న మంత్రి పొన్నం



రాష్ట్రంలో భాజపాకి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రానికి ఆ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. ఒక్క జాతీయ ప్రాజెక్టు అయినా ఇచ్చిందా అని నిలదీశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపాను వ్యతిరేకిస్తే.. ఈడీ, సీబిఐ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు.



వివరాలు 2లో..

అధికార కాంగ్రెస్ పార్టీ అభద్రతా భావంలో ఉందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై ప్రజల నుంచి వ్యతిరేకత పెరుగుతోం దన్నారు. కరువు, నీళ్లు అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. సానుభూతి కోసం తనపై కుట్రలు జరుగురున్నాయని.. రేవంత్ రెడ్డి కొత్త నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు.

## అభద్రతా భావంలో అధికార కాంగ్రెస్

ఇచ్చిన హామీలపై ప్రజల్లో వ్యతిరేకత
బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

వివరాలు 2లో..




## ఢిల్లీలో రాష్ట్రపతి పాలనకు కుట్ర

ఢిల్లీ మంత్రి ఆతిశీ ఆందోళన

వివరాలు 2లో..

## కవితకు మరోమారు చుక్కెదురు

సిబిఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ పిటిషన్
తిరస్కరించిన రౌజ్ అవెన్యూ కోర్టు



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి చుక్కెదురైంది. సీబీఐ తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. సీబీఐ తనను ప్రశ్నించడాన్ని సవాలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్ట్ కొట్టివేసింది. ఇక సీబీఐ కస్టడీకి అప్పగించడానికి సంబంధించిన పిటిషన్‌పై తీర్పును కోర్ట్ రిజర్వ్ చేసింది. కాగా ఢిల్లీ లిక్కర్ సా[illegible] కేసులో ప్రశ్నించేందుకు కవితను కస్టడీకి ఇవ్వాలని సీబీఐ త[illegible] న్యాయవాదులు వాదించారు.

# కేసీఆర్‌తోనే పూలే, అంబేడ్కర్ ఆశయాల సాధన

రంగారెడ్డి :

దళిత, బహుజనల నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరణలో చేసి చూపెడుతున్నది కేవలం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రమే అని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. విద్యతోనే వికాసం వస్తుంది. వికాసం నుంచి ప్రగతి వస్తుంది. ప్రగతి నుంచి సమాజంలో సమానత్వం వస్తుందని పూలే చెప్పారు. ఆ విధంగా అంబేద్కర్, పూలే మాటలను ఆచరణలో అమలు చేసింది కేసీఆర్ అని ఘంటా పథంగా చెప్పొచ్చు. 1008 గురుకుల పాఠశాలలను కేసీఆర్ స్థాపించారు. గురుకులాల్లో ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు లక్షా 20 వేల చొప్పున ఖర్చు పెట్టి చదివించారు. ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా గురుకుల విద్యార్థులను తీర్చిదిద్దారు.విద్య మాత్రమే కాదు.. బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారు. రూ. 11 వేల కోట్లతో గొర్రెల పెంపకం అమలు చేశారు. మత్స్యకారులకు రూ. 30 వేల కోట్లతో మత్స్య సంపద సృష్టించారు. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర లాంటి మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారు. చేతి వృత్తులకు, కులవృత్తులకు కేసీఆర్ అండగా నిలబడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే ఎక్కువ బీసీలకు బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చింది. మొత్తం 17 పార్లమెంట్ స్థానాల్లో ఐదు సీట్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించగా, మిగతా 12 సీట్లలో 6 సీట్లు బీసీలకు కేటాయించారు. ఇలా 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించడం కేసీఆర్ వల్లే సాధ్యమైంది. పూలే జయంతి రాగానే దండేసి దండం పెట్టుడు వేరు. కానీ ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా చేతల్లో చేసి చూపించిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కేసీఆర్ ఆచరణలో పెట్టారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు, దళిత బంధు అమలు చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పేరిట ఒక్కొక్క దళిత విద్యార్థికి రూ. 20 లక్షలు ఇచ్చి విదేశాల్లో చదువుకునేందుకు అండగా నిలబడ్డారు. ఈ దేశంలో దళితులకు ఇలా ఇంత వరకు ఎవరూ చేయలేదు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తున్నారు కేసీఆర్. మనందరం కలిసికట్టుగా క్యామ ల్లేష్‌ను గెలిపిద్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్‌ను ఖతం చేయాలనే కుట్ర..

## మాజీ మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట

రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఅర్ఎస్ ప్రభుత్వమే. మనం పదేళ్లు పాలించినం..వాళ్లు వచ్చి నాలుగు నెలలు కాలేదు. ప్రభుత్వ ంపై అప్పుడే వ్యతిరేకత పెరిగింది. కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయితదని మాజీ మంత్రి హరీశ్ రావ హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికలపై శుక్రవారం కొండ భూదేవి గార్డెన్‌లో సిద్దిపేట పట్టణ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీశ్ రావు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటలో సగం కట్టిన వెటర్నరీ కాలేజీని రద్దు చేసి సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్‌కు తరలించుకు పోయా దని ఆరోపించారు.వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అని గంభీర ఉపన్యాసాలు ఇచ్చారు. ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రేవంత్ రెడ్డి దగ్గర సరుకు లేదు, పని లేదని విమర్శించారు. బీజేపీ పేదలకు, తెలంగాణకు వ్యతిరేక పార్టీ.

### బీఆర్ఎస్‌ను ఖతం చేయాలనే కుట్ర..

సిలేరును లాక్కుని మనకు అన్యాయం చేసిన పార్టీ అని గుర్తు చేశారు. పదేళ్లలో బీజేపీ చేసిన ఒక్క మంచి పని ఉందా? అని సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని రేవంత్ రెడ్డి బురదజచ ల్లిండ్లు.. ఇప్పుడు మోదీని బడేమియా అంటుంటున్నడని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై తెలంగా ణలో బీఅర్ఎస్ లేకుండా చేయాలనే కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీని ఓడించే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని ముస్లిం సోదరులు గుర్తించాలి. ఇచ్చిన హామీలు తప్పిన కాంగ్రెస్ మెడలు వంచాలంటే ఎంపీ ఎన్నికల్లో బీఅర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు.

# పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఏవీ

## సిఎం ఆదేశించినా కేవలం 30 రూపాయల పెంపు

## జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్.

పండించిన పంటకు గిట్టుబాట ధర రాకపోవడంతో దురదృష్టకరమని జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సీఎం ఆదేశించినా క్వింటాల్‌కు రూ.30 మాత్రమే పెంచారని విమర్శించారు. ఒకటింటికి ప్రకటించాల్సిన ధరను ఐదింటికి ప్రకటించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులకు అన్యాయం జరిగిందని అధికారులు ఒప్పుకున్నారని చెప్పారు. వడ్లలో తేమ శాతంతో సంబంధం లేకుండా తక్కువ ధర ఇచ్చారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలు గండ్ర వెంకట రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. జనగామలో 193 కొనుగోలు కేంద్రాలు పెట్టారని, అందులో ఒక్కటి కూడా సరిగా పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వం కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ధాన్యం క్వింటాకు రూ.2500లకు కొంటామని రేవంత్ రెడ్డి చెప్పారని, రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కనీస మద్దతు ధరకంటే రూ.700 తక్కువకు వడ్లు కొంటున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను మంత్రులు కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రైతుబంధు ఇస్తామని మంత్రులు అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులకు నమ్మకం పోయిందని చెప్పారు. రైతుబంధు, రుణమాఫీ ఇవ్వలేదు కాబట్టే రైతులు ప్రభుత్వాన్ని విశ్వసించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కనీస మద్దతు ధరకు ధాన్యం మొత్తం కొనాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని, ధాన్యం క్వింటాకు రూ.2200 చెల్లించాలని, రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు.బీఆర్ఎస్ హయాంలో ప్రతి గింజా కొన్నామని, మద్దతు ధర ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత వల్ల వేల ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోయాయని విమర్శించారు. పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు నష్టం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.

# అభద్రతా భావంలో అధికార కాంగ్రెస్

## ఇచ్చిన హామిలపై ప్రజల్లో వ్యతిరేకత

## బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

హైదరాబాద్,

అధికార కాంగ్రెస్ పార్టీ అభద్రతా భావంలో ఉందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై ప్రజల నుంచి వ్యతిరేకత పెరుగుతోందన్నారు. కరువు, నీళ్లు అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. సానుభూతి కోసం తనపై కుట్రలు జరుగురున్నాయని.. రేవంత్ రెడ్డి కొత్త నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు. మజ్లిస్‌ను గెలిపించమని రేవంత్ రెడ్డి చెప్పారని కాంగ్రెస్ నాయకులే బాహాటంగా చెబుతున్నారన్నారు. మజ్లీస్‌కు సపోర్ట్ చెయ్యడం హనుమంతరావు లాంటి వ్యక్తులకు ఇష్టం లేదన్నారు. సొంత నేతల వలనే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందంటూ వ్యాఖ్యలు చేశారు. అవినీతి పార్టీలకు కొమ్ము కాసే వ్యక్తులు జైళ్లలో ఉన్నారన్నారు. హామీల విషయంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. అబద్ధాలకు కాంగ్రెస్, అహంకారనికి బీఆర్ఎస్‌లు మారుపేరు అంటూ విమర్శలు గుప్పించారు. తనపై, తన ప్రభుత్వంపై కుట్ర జరుగుతుందని ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని కాంగ్రెస్ రిఫరెండంగా ప్రకటిస్తారా..! అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు.

# భాజపాకి ఓటు అడిగే హక్కు లేదు

## ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారు

## చేనేతలకు కేంద్ర ప్రభుత్వం మొండిచేయి

## 14న దీక్షకు దిగనున్న మంత్రి పొన్నం

హైదరాబాద్,

రాష్ట్రంలో భాజపాకి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రానికి ఆ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. ఒక్క జాతీయ ప్రాజెక్టు అయినా ఇచ్చిందా అని నిలదీశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపాను వ్యతిరేకిస్తే.. ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని మండ పడ్డారు. చేనేతలకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అన్యాయం చేసిందని, తెలంగాణ అమరవీరులను అవమానించిందని విమర్శించారు. భాజపా, భారాస కలిసి కాంగ్రెస్‌ను దెబ్బతీసే ందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇదిలావుంటే మంత్రి పొన్నం ప్రభాకర్ దీక్షకు పూనుకున్నారు. ఏప్రిల్ 14న దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలపై పొన్నం దీక్ష చేయాలని నిర్ణయించారు. కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయంలో దీక్షకు దిగనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూం ఇచ్చిన వాళ్ళనే బీఆర్ఎస్ ఓట్లు అడగాలని అన్నారు. 'మాకు ఒక్క వేలు చూపిస్తే.. మేం నాలుగు వేళ్ళు చూపెడుతాం' అని అన్నారు. పదేండ్లు మంత్రిగా ఉన్న హరీష్ రావు బుద్ధి ఉండే మాట్లాడుతున్నాడా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడడంపై మోదీ అవహేళన చేశారని.. తెలంగాణ అమరులను ప్రధాని తెలంగాణలో ఓట్లు అడగడానికి మోదీకి ఏం హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. 'తెలంగాణకు బీజేపీ చేసిందేంటి? కొత్త రాష్ట్రానికి పదేండ్లలో బీజేపీ ఇచ్చిందేంటి? దేశాన్ని అదాని, అంబానీకి అమ్మడం తప్పా మోదీ ఏం చేశారు? బీజేపీని వ్యతిరేకిస్తే ఈడీ, సీబీఐలతో ఇబ్బంది పెడుతున్నారు. రాముడి ఫోటో పక్కన మోదీ ఫోటో ఎలా పెడుతారు. అభివృద్ధి ఏం చేశారని అడిగితే అది పక్కన పెట్టి గాలి కబుర్లు, సొల్లు కబుర్లు చెబుతున్నారు' అంటూ విరుచుకుపడ్డారు. రాముడిని రాజకీయాల కోసం వాడుకోవడం తప్పన్నారు. సికింద్రాబాద్‌కు తెలంగాణ బీజేపీ అధినేత కిషన్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. చేనేత కార్మికులకు బీజేపీ అన్యాయం చేసిందని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలకు నార్త్ ఇండియాలో ఎలా ఆదుకుంటున్నారో సౌత్ ఇండియాలో కూడా అలాగే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 'మిషన్ కాకతీయ నీళ్ళు మొత్తం ఎటు పోయాయి? మేం తాగినమా, మీరు తాగారా?' అంటూ ప్రశ్నలు సంధించారు. గుర్తింపు కోసమే కొందరు బీజేపీ నాయకులు కాంగ్రెస్ మంత్రులపై ఆరోపణలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కవితకు మరోమారు చుక్కెదురు

## సిబిఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ పిటిషన్

## తిరస్కరించిన రౌజ్ అవెన్యూ కోర్టు

న్యూఢిల్లీ,

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి చుక్కెదురైంది. సీబీఐ తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. సీబీఐ తనను ప్రశ్నించడాన్ని సవాలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్ట్ కొట్టివేసింది. ఇక సీబీఐ కస్టడీకి అప్పగించడానికి సంబంధించిన పిటిషన్‌పై తీర్పును కోర్ట్ రిజర్వ్ చేసింది. కాగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రశ్నించేందుకు కవితను కస్టడీకి ఇవ్వాలని సీబీఐ తరపు న్యాయవాదులు వాదించారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పాత్రకు సంబంధించిన కీలక విషయాలను సీబీఐ బహిర్గతం చేసింది. కవితే రూ. 100 కోట్లు చెల్లించినట్లు సీబీఐ కస్టడీ రిపోర్ట్‌లో తెలిపింది. కవిత జాగృతి సంస్థకు శరత్ చంద్రారెడ్డి రూ.80 లక్షల ముడుపులు చెల్లించినట్లు పేర్కొంది. డబ్బుల కోసం శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారని పేర్కొంది. ల్యాండ్ డీల్ చేసుకోకపోతే తెలంగాణలో బిజినెస్ ఎలా చేస్తావో చూస్తానని శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించినట్లు కస్టడీ రిపోర్ట్‌లో సీబీఐ అధికారులు పేర్కొన్నారు. అసలు భూమే లేకుండా వ్యవసాయ భూమి కొనుగోలు చేసినట్లు అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించారంది. ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలన్న పిటిషన్ పై వాదనలు విన్న కోర్టు కాసేపట్లో తీర్పు వెల్లడించనుంది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను విచారించేందుకు సీబీఐకి అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఆమె తరఫు లాయర్ విక్రమ్ చౌదరి ఈ నెల 6న కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ విచారణపై స్టేటస్ కో ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సీబీఐ తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విచారణ జరిపిన కోర్టు పిటిషన్ ను కొట్టేసింది.

# సెల్‌ఫోన్ గొడవలు

## మనస్తాపంతో యువతి ఆత్మహత్య

## తండ్రిని హత్యచేసిన తనయుడు

మంచిర్యాల,

సెల్‌ఫోన్ గొడవులు ఇద్దరి ప్రాణాలు బలిగొన్నాయి. సెల్‌ఫోన్ రిపేరు చేయించలేదని ఓ యువతి ఆత్మహత్య చేసుకోగా, సెల్‌ఫోన్ గొడవలో ఓ యువకుడు తండ్రినే హతమార్చాడు. ఈ రెండు విషాద ఘటనలు మంచిర్యాల జిల్లాలోనే జరగడం విశేషం. ఇక వివరాల్లోకి వెళితే ..సెల్‌ఫోన్ బాగు చేయించలేదని మనస్తాపంతో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదకర సంఘటన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ప్యాగ సారక్క, స్వామి దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. అయితే కూతురు సాయిసుమా(19) సెల్ ఫోన్ బాగు చేయించమని తల్లిదండ్రులను అడిగింది. దీంతో తరచూ సెల్‌ఫోన్ పాడు చేస్తున్నావని తల్లి మందలించింది. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు బాగాలేవని, కొద్ది రోజుల తర్వాత బాగు చేయిస్తామని చెప్పింది. అన్న అడిగితే బాగు చేయిస్తారు కానీ తాను అడిగితే మాత్రం ఏమీ చెయ్యరు అంటూ సాయిషుమా మనస్తాపానికి గురైంది. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లిన తర్వాత ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాయిసుమా మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఇదిలావుంటే మంచిర్యాలజిల్లాలో దారుణం చోటు చేసుకుంది. సెల్‌ఫోన్ గొడవ ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని రామకృష్ణాపూర్‌కు చెందిన సింగరేణి విశ్రాంత కార్మికుడు రాయమల్లుకు(62) రాకేష్ అనే కుమారుడు ఉన్నాడు. సెల్‌ఫోన్ విషయంలో తండ్రి, కొడుకుల మధ్య ఘర్షణ నెలకొంది.దీంతో ఆవేశానికి గురైన రాకేష్ తండ్రి రాయమల్లు తలపై రోకలిబండతో కొట్టి హతమార్చాడు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# భద్రాచలంలో శ్రీరామ నవమి ఏర్పాట్లు

## ఆన్‌లైన్‌లో రూమ్స్ బుకింగ్ షురూ

భద్రాచలం,



ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే రాములోరి బ్రహ్మోత్సవాలు మళ్లీ మొదలయ్యాయి. భద్రాచలంలోని రాములోరి ఆలయంలో శ్రీరామనవమి తిరు కల్యాణ బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 9 నుంచి ప్రారంభమయ్యాయి. ఇవి ఏప్రిల్ 23 వరకు కొనసాగనున్నాయి. ఈ క్రమంలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగే శ్రీరామనవమి, మహా పట్టాభిషేక ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు ఆన్‌లైన్ )లో కూడా గదులు బుక్ చేసుకోవచ్చునిఅధికారులు ప్రకటించారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 17న శ్రీరామనవమివేడుక జరగనుంది. ఈ నేపథ్యంలో లక్షలాది మంది భక్తులు ఈ వేడుకల కోసం తరలిరానున్నాయి. ఇప్పటికే భక్తుల కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. దీంతోపాటు ఆలయ పరిసరాలలో తాగు నీరు సహా భక్తుల కోసం గదులనుకూడా సిద్ధం చేశారు.భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగే శ్రీరామనవమి, మహా పట్టాభిషేక ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు ఆన్‌లైన్‌లో కూడా గదులు బుక్ చేసుకోవచ్చని అధికారులు ప్రకటించారు. . ఏప్రిల్ 17, 18 తేదీలలో ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశామని అక్కడి అధికారులు స్పష్టం చేశారు. అయితే ఆయా తేదీలలో రూమ్స్ కోసం ముందుగానే బుక్ చేసుకుంటే సులభంగా దొరికే అవకాశం ఉంటుంది.

# వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మారేపల్లి సుధీర్ కుమార్

## పార్టీ నేతలతో చర్చించి ఖరారు చేసిన కెసిఆర్

హైదరాబాద్,

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో డీలా పడిన బీఆర్ఎస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఎంపీ అభ్యర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో అధిక సంఖ్యలో సీట్లు గెలుచుకుని పునర్ వైభవాన్ని చాటుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఎన్నో రోజులుగా నాన్చుతున్న వరంగల్ ఎంపీ అభ్యర్థి విషయంలో పార్టీ కీలక నిర్ణయం వెల్లడించింది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్ ను నియమిస్తున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఅర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లా మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ గా కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా పార్టీకి విధేయుడిగా అధినేత తో కలిసి పని చేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు పార్టీ నేతలతో చర్చించిన అనంతరం సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ఖరారు చేశారు. కాగా.. బీఆర్ఎస్ అభ్యర్థిగా తొలుత కడియం కావ్య పేరును అధిష్ఠానం ఖరారు చేసినా అనూహ్యంగా ఆమె బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. దీంతో వరంగల్ ఓటర్లలో గట్టి పట్టున్న నేతను బరిలో దించాలని ఆ పార్టీ యోచిస్తోంది.

# ఢిల్లీలో రాష్ట్రపతి పాలనకు కుట్ర

## ఢిల్లీ మంత్రి ఆతిశీ ఆందోళన

న్యూఢిల్లీ,

ఆప్ నేతలు మరోసారి సంచలన ఆరోపణలకు తెరతీశారు. రానున్న రోజుల్లో దేశ రాజధానిలో రాష్ట్రపతి పాలన విధించేందుకు భాజపా యత్నిస్తోందని వ్యాఖ్యానించారు. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని అస్థిరం రిచేందుకు కుట్ర జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిందని ఢిల్లీ మంత్రి ఆతిశీ ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేజ్రీవాల్‌ను తప్పుడు కేసులో అరెస్టు చేశారు. ఎందుకంటే ఢిల్లీలో ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్ర జరుగుతోంది. గతంలోని అనుభవాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. పలు విభాగాల్లో ఖాళీలు ఉన్నప్పటికీ.. అధికారులను కేటాయించడం లేదు. ఎన్నికల తేదీలు ప్రకటించిన నాటి నుంచి అధికారులు సమావేశాలకు హాజరుకావడం మానేశారు. ఈ కుట్రలో భాగంగానే సీఎం వ్యక్తిగత కార్యదర్శి(పీఎస్)ని పదవి నుంచి తొలగించారని ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఆరోపణలను భాజపా తిప్పికొట్టింది. 'ఆ పార్టీ ప్రతిరోజు కొన్ని అందమైన కథల్ని వండి వార్చుతుంది' అని ఎద్దేవా చేసింది. ఇదిలా ఉంటే.. మద్యం విధానానికి సంబంధించిన కేసులో అరెస్టయి జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అవినీతి ఆరోపణలు చేస్తూ ఒక మంత్రి రాజీనామా చేయగా.. సీఎం పీఎస్ వైభవ్ కుమార్‌ను విధుల నుంచి తొలగించారు. అతడి నియామక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఢిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ విభాగం ప్రకటించింది.

# మద్యంమత్తులో విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్

సంగారెడ్డి,

సంగారెడ్డిజిల్లా పటాన్‌చెరులో మద్యం మత్తులో విద్యుత్ టవర్ ఎక్కి ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. వివరాల్లోకి వెళ్తే..బండ్లగూడకు చెందిన ఖదీర్ బైకు చోరీకి గురైందని గురువారం రాత్రి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో కిటికీకి తలబాదుకున్నాడు. పోలీసులు అతడిని సముదాయించి దవాఖానకు తీసుకెళ్లారు. అయితే హాస్పిటల్ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. కుటుంబ సభ్యులు నచ్చజెప్పడంతో కిందకు దిగాడు.

# నాడు కన్నబిడ్డలను హతమార్చి.. నేడు ఉరేసుకుని దంపతుల ఆత్మహత్య

మహబూబాబాద్,

గత నెలలో తమ కుమార్తెలను హతమార్చిన తల్లిదండ్రులు ఉరి వేసుకుని ఆత్మహత్యకుపాల్పడ్డారు. ఈ ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని అంకన్నగూడేనికి చెందిన పి.అనిల్(26), దేవి (22).. గ్రామానికి సమీపంలోని అడవిలో ఉరి వేసుకున్నారు. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. గత నెల 10న తమ కుమార్తెలు లోహిత (2), జస్విత(1)కు పాలలో విషం కలిపి హత్య చేశారని వారిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. పోలీసులు వీరిద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం అంకన్న గూడెం సమీపంలోని అడవిలో వీరిద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి.

## ప్రజా ఆశీర్వాద యాత్ర బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



పెద్దపులి నాగారం గ్రామంలో ఘన స్వాగతం

ప్రజాగొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// ఏప్రిల్ 12 (చిక్కిరి శ్రీకాంత్)

చేవెళ్ల పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద యాత్ర మహేశ్వరం నియోజకవర్గంలోకి ప్రవేశించింది. మహేశ్వరం నియోజకవర్గంలోని పెద్దపులి నాగారం గ్రామంలో ఎంపీపీ కుండె వెంకటేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి శాలువతో సత్కరించి ప్రజా ఆశీర్వాద యాత్రకు స్వాగతం పలికారు. మహేశ్వరం మండల్ బిజెపి ప్రధాన కార్యదర్శి గొల్లూర్ శ్రీశైలం, మరియు కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు శాలువతో సత్కరించి స్వాగతం పలికారు.

## కార్మిక,కర్షక పక్షపాతి జహంగీర్ ను గెలిపించండి


### - నారి ఐలయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 12 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

కార్మికుల కోసం రైతుల కోసం వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే పేదల అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు లు పిలుపునిచ్చారు

శుక్రవారం రోజున మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో సిపిఎం ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కార్మికుల కూలీల పక్షాన పోరాడే సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మద్దతు ధర అందించలేకపోయారని మరొకవైపు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించి రైతులను కూలీలుగా కార్మికులుగా మార్చారన్నారు అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ వాళ్లకు అప్పజెప్పి కార్మికులకు వారి సమస్యలపై పోరాడే హక్కును తొలగించారని విమర్శించారు

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పులిగిల్ల సిపిఎం నాయకులు దొడ్డి బిక్షపతి,వడ్డమాని వెంకటయ్య,వేముల అమరేందర్ బొడ్డు రాములు వేముల ముత్తయ్య,దొడ్డి యాదగిరి, వేముల



నాగరాజు,వడ్డెమాని మధు, మంద విజయ్, వేముల జ్యోతిబస్, బుగ్గ ఉదయ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు

పయిల్వాన్ పురం గ్రామంలో సిపిఎం అభ్యర్థి గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం

ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి బిక్షపతి సహాయ కార్యదర్శి రాగిర్ కృష్ణస్వామి,సిపిఎం నాయకులు రేపాక ముత్యాలు, బందారపు ధనంజయ వట్టిపల్లి చంద్రయ్య బంగారపు వీరస్వామి వనగంటి స్వామి చీర్క లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఉదయం పూట ఇంట్లో చోరీ

### ఆరు తులాల నగలతో పాటు 60 వేల నగదు చోరీ



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావు పేట గ్రామానికి చెందిన తిప్పని ప్రమీల %ఎ/శీ% వీరభద్రయ్య ఉదయం 8 గంటలకు ఉపాధి హామీ వందరోజుల కూలి పనికి వెళ్లగా, వారు లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు వారి ఇంట్లోకి ప్రవేశించి 6 తులాల బంగారు ఆభరణాలు మరియు %=ం%.60,200 రూపాయల నగదు, మొత్తం ఐదు లక్షల విలువ గల బంగారం నగదు దొంగిలించుకుని పోయారని కూలి పనికి పోయి ఇంటికి రాగానే ఇంటి తాళాలతో పాటు బీరువా తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు ఈ కేసును ప్రతిష్టాత్మంగా తీసుకొని అతి త్వరలో దొంగలను పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు , ఏసిపి సీఐ చంద్రమోహన్ ఎస్సై మహేందర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



## మహబూబాబాద్ గడ్డ పై ఆదివాసీ జెండా ఎగరేస్తాం..పూనెం

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

చర్ల మండలం కేంద్రంలో ఆదివాసీలతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో జివిస్పి చర్ల మండల వర్కింగ్ ప్రెసెంట్ పూనెం వరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ.బుర్జవ రాజకీయ పార్టీలు మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ని బంజరులకే ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నారని ఆదివాసులతో నిండిన మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ను ఏ రాజకీయ పార్టీ కూడా ఆదివాసులకు కేటాయించలేదని ఆయన మండిపడ్డారు ,1976 లో కాంగ్రెస్ పార్టీ తమ ఓటు బ్యాంకు కోసం పక్క రాష్ట్రాల్లో ఓసి, బీసీలుగా చలామణి అవుతున్న బంజరులని ఎస్టీ జాబితాలో కలిపింది కాంగ్రెస్ పార్టీ కాదని?ఎవరి స్వార్థం కోసం ఆదివాసీల్ని ఉపయోగించుకుంటున్నారని భూమిని నీటిని అడవిని నమ్ముకుని ఆదివాసీలు బ్రతుకుతుంటే బంజారాలను ఎస్టి జాబితాలో చేర్చారని తమ ఓటు బ్యాంకు కోసం ఏ కులాలైనా ఎస్టీ జాబితాలో కలుపుతారా అని ఆయన వ్యాఖ్యానించారు.భద్రాచలం పార్లమెంటు మహబూబాబాద్ కు తరలిస్తుంటే ఏ రాజకీయ పార్టీ నాయకులు ఎందుకు?నోరు తెరచి మాట్లాడం లేదని ప్రజల శ్రేయస్సు కొరకు పోరాటాలు ఎందుకు చేయలేదనిఆయనప్రశ్నించారు.

47000నాలుగు లక్షల అత్యధిక ఓటు బ్యాంక్ ఉన్న ఆదివాసీలను విస్మరించి లంబాడాలకు టికెట్ కేటాయించడాన్ని ఆదివాసీ సంఘాలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన.బూర్జవ రాజకీయ పార్టీలు ఆదివాసీలను అణిచి వేసే అతి పెద్ద కుట్రగా ఆదివాసీ ప్రజాసంఘాలు అభివర్ణిస్తూ మన జాతిని ఛైతన్యం కావాల్సిన అవసరంఉందని తెలిపారు.ఆదివాసీ అభ్యర్థిని గెలిపించుకునీ మన అస్తిత్వాన్ని కాపాడుకుందాం.ఆదివాసి సమాజానికి తెలిపారు.ఈ



సమావేశంలో చర్ల మండల ప్రధాన కార్యదర్శి ఇర్ప.సారయ్య కోరం.ముత్యాలు కాకా.నిఖిల్ పూనెం.వెంకటేష్ ఇర్ప.అరుణ్ పాల్గొన్నారు.

## శ్రీసీతారాముల కళ్యాణం గోడ పత్రిక ఆవిష్కరణ



ప్రజా గొంతుక/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని భవానినగర్ లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీసీతారాముల కళ్యాణం గోడ పత్రిక,కరపత్రాన్ని చౌటుప్పల్ సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, శుక్రవారం రోజున ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణం స్థానికబస్ స్టాండ్ ఆవరణలో ఈ నెల 17న ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరు విచ్చేసి కళ్యాణం తిలకించి స్వామి వారి ఆశీస్సులు పొందగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఆద్యక్షులు బొబ్బిల్ల మురళీ,ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్ గుప్త,పోలోజు శ్రీనివాసచారి,గుర్రంరవిందర్, తుర్పింటినరసింహా,బీజేపీ మండల ఇంచార్జ్ గుఅజ్జాల సురేందర్ రెడ్డి,మంచికంటి భాస్కర్ గుప్త,దాచేపల్లిప్రకాశ్ గుప్త,మాజి దేవాలయ ఆద్యక్షులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ గ్రందాలయ చైర్మన్ ఉడుగు మల్లేశ్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టి యు ఎఫ్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శిగా మల్లం వెంకటేశం నియామకం



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా సాంస్కృతిక కార్యదర్శిగా మల్లం వెంకటేశంను నియమిస్తూ. ఉద్యమకారుల ఫోరం.రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్. చీమ శ్రీనివాస్ ఆదేశం మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్.నియామక పత్రం శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరంజిల్లా ఉపాధ్యక్షులు మంటి రమేష్ నియోజకవర్గ అధ్యక్షుడు జోగు అంజయ్య వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ . పబ్బు స్వామి బొడిగె సుదర్శన్ శ్రీనివాసచారి మంటి రమేష్ కదిరేని స్వామి. తదితరులు పాల్గొన్నారు

## కుదునూరు గ్రామంలో డాక్టర్ దివ్య నయన అధ్వర్యంలో వైద్య శిబిరం



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

కుదునూరు గ్రామంలో వైద్య శిబిరం...

చర్ల మండలం సత్య నారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కుదునూరు గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ దివ్య నయన అధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించ బడినది.6 మందికి జ్వరం వచ్చి తగ్గి వంటి నొప్పులు ఉన్నవి వారికి మలేరియా కు సంబంధించిన ఆర్ డి టి లు చేసినాము వారికి మలేరియా లేదు. వారందరివి వైరల్ జ్వరం గా గుర్తించి వారికి మందులు ఇవ్వటం జరిగింది,53 మంది కి సాధారణ వ్యాధుల కు చికిత్స చేయడం జరిగినది. వైరల్ జ్వరాలు ఎక్కువ నమోదు అవుతున్న%శీ%దు వలన నీటి నిల్వ లేకుండా చూడడం,కాచి చల్లార్చిన నీటినిత్రాగడం,లెట్రిన్ టాంక్ గొట్టా లకు జాలీలు కట్టుకొని దోమలు పెరగకుండా చూసుకోవాలి,దోమతెరలు తప్పనిసరి గా కట్టుకోవాలని సూచించారు.ఈ శిబిరంలో హెచ్ ఈ ఓ బాబురావు,హెల్త్ అసిస్టెంట్ లువేణు,వరప్రసాద్, సుబ్బారావు, ఆశా కార్యకర్తలునాగమణి, కాంతమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ శాఖ యూత్ అధ్యక్షులుగా కేమిడి నాగేష్



ప్రజా గొంతుక ప్రతినిధి, లింగాలఘణపురం : మండలం లోని వడ్డిచెర్ల గ్రామంలో శుక్రవారం బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దూసరి వెంకన్న అధ్యక్షతన ఎంపిటిసి గండి మంగమ్మ-యాదగిరి , మండల యూత్ ఇంచార్జీ దయ్యాల గణేష్ ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు గా కేమిడి నాగేష్ ని ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

## శాసన సభ స్పీకర్ ను కలిసిన దళిత సంఘం నాయకులు



పుట్టపహాడ్ గ్రామంలో ఈనెల 28న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణకు రావాలని ఆహ్వానం మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో ఈనెల 28న ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణకు తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథులుగా రావాలని మర్యాదపూర్వకంగా కలిసిన మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ పుట్టపహాడ్ దళిత సంఘం సభ్యులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కులకచర్ల మండల నాయకులు సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య, మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవీందర్ నాయక్,దళిత సంఘం నాయకులు లాలు,పుట్టపాడు రాములు,దప్పు శ్రీనివాస్,దొమ్మ వెంకట్ తదితరులు ఉన్నారు.

# పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయాలి

ప్రజా గొంతుక న్యూస్/బోనకల్ ప్రతినిధి మంద అశోక్

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేత ఎం గిరి


సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయాలని లక్ష్మీపురం గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు ఎం గిరి మాట్లాడుతూ తెలంగాణలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకత్వం ఇరవై నాలుగు మంది పై కుట్ర దేశద్రోహం కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా పాలన అందిస్తామని స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని ఎన్నికల ముందు చేసిన వాగ్దానం మరిచి తమ వర్గ స్వభావం మారదని నిరూపించుకుంది. ప్రజలకు ఇచ్చిన హామీలుపై దృష్టి పెట్టకుండా ప్రజా ఉద్యమాలపై నిర్బంధ ఖండను ప్రయోగిస్తుందని గత పాలకుల పాతదారిలోనే నడుస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో నమోదైన ఉ పా కేసులు అన్నిటిని రద్దు చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెచ్చిన పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ 1992 ని రాష్ట్రంలో ఎత్తివేయాలని ప్రజల ఆకాంక్షలు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగించాలని ఏజెన్సీ గ్రామాల్లో గాలింపు నిత్యం జరుగుతున్న కూబింగు చర్యలు నిలిపేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీని ప్రజల్లో బదనాం చేసే విధంగా కొందరు అధికారులు పనిగట్టుకొని నిషేధ పార్టీగా ప్రచారం చేయటాన్ని ఖండిస్తున్నాం. గత సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ పై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు.గత నెల రోజుల నుంచి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో తీవ్ర నిర్బంధం కొనసాగుతుందని బూటకపు ఎన్కౌంటర్లు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. వాటిపై న్యాయ విచారణజరిపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలు మానుకోవాలని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల




ప్రజల్లో విభజన కు దారిదిస్తుందని దానివల్ల దేశ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని విభజన రాజకీయాలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పెద్దప్రోలు వెంకటేశ్వర్లు పి వై ఎల్ జిల్లా నాయకులు పులుసు రవి, గోవిందరావు, గోపి, సన్నీ,బన్నీ నాగేంద్రమ్మ, కృష్ణవేణి, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ యూత్ గర్జన సభను విజయవంతం చేయాలి, జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు సాదుల సుగుణాకర్

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



ఆదివారం కరీంనగర్ లో జరిగే మున్నూరుకాపు పటేల్ యూత్ గర్జన సభ ను విజయవంతం చేయాలని మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సాదుల సుగుణాకర్ ఒక ప్రకటనలో కోరారు . పటేల్ యూత్ గర్జన సభ కరీంనగర్ జిల్లా కేంద్రంలో బై పాస్ సమీపం లోని వీ కన్వెన్షన్ లో ఆదివారం నిర్వహిస్తున్నారని రాష్ట్రం లోని అన్ని ప్రాంతాల నుంచి పటెల్స్ పాల్గొంటారని ఇందులో పలు అంశాలపై చర్చ జరుగుతోంది అనివ్వివరించారు..అనంతరం పటేల్ గెజిట్ కోసం

గ్రామస్థాయి నుండి, మండలం, డివిజన్, జిల్లా, ప్రెస్ అప్ గవర్నమెంట్ వరకు గెజిట్ కోసం కావలసిన, పత్రాలు, వాటి పూర్తి వివరాలు సమగ్రంగా కూలంకుశంగా చర్చ ఉంటుందన్నారు. ఇకనుండి ప్రతి మున్నూరు కాపు కులస్తులకు పటేల్ పేరు తప్పనిసరిగా గెజిట్ తీసుకొస్తామని, అలాగే వివిధ గ్రామాల నుండి హైదరాబాద్ వరకు వెళ్లి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు వేరు వేరుగా వెయ్యి మంది తో కూడిన బాలికల హాస్టల్ వసతి గృహం ల ఏర్పాటు కు తీర్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. కావున జిల్లాలోని మున్నూరుకాపు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## కూన శ్రీశైలం గౌడ్ ను కలిసిన ప్రజలు నాయకులు..



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ బస్తీలకు చెందిన ప్రజలు పలు సంక్షేమ సంఘాల నాయకులు ప్రతినిదులు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కూన శ్రీశైలం గౌడ్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీశైలం గౌడ్ కు అభినందనలు తెలియజేస్తున్నారు. పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు వివిధ కాలనీకి చెందిన ప్రజలు కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి స్థానికంగా ఉన్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## పట్ట పగలే వెలుగుతున్న విధి దీపాలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని రైస్ పేట గ్రామంలో పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుగుతూ దర్శనమిచ్చాయి. ఇలా వీధి దీపాలు వెలగడంతో విద్యుత్ దుర్వినియోగం అవుతుందని స్థానికులు మండిపడ్డారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఇలా విద్యుత్ దుర్వినియోగం అవ్వకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని రైస్ పేట గ్రామస్తులు కోరుతున్నారు.

## కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బూత్ సాయి కమిటీలు





ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//ఏప్రిల్ 12 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి గౌరవ (కిచ్చెన్న గారి లక్ష్మా రెడ్డి)బి ఆధ్వర్యంలో పీసర్ శ్లోక కన్వెన్షన్ ఏర్పాటు చేసిన బూత్ కమిటీ లోని 10 మంది సభ్యులతో ముఖ్య సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి సలహాదారుడు చేవెళ్ల ఇంచార్జ్ శ్రీ వేం నరేందర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ గడ్డం రంజిత్ రెడ్డి మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిసిసి %ఠ% మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మరియు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది...

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మున్సిపాలిటీ లోని 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఆమె నివాసంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు సమక్షంలో కౌన్సిలర్ బలిజ పద్మ రాజా రెడ్డిలతోపాటు బి ఆర్ ఎస్ యూత్ పట్టణ ఉపాధ్యక్షుడు బలిజ శివప్రసాద్ ,ఎంఐఎం పార్టీ మాజీ కౌన్సిలర్ చిట్యాల భూమయ్య, బిఆర్ఎస్ నాయకులు గురు మంతుల సత్తయ్య, ఉయ్యాల శోభన్, కంబ ఆనంద్, బుల్లె పురుషోత్తం ,మైస రాజేష్ లు పార్టీలో చేరగా ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పొందారని అన్నారు. రాబోయే కాలంలో వార్డులో అభివృద్ధి ,సంక్షేమం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. జువ్వాడి నర్సింగారావు సూచనల మేరకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపు కోసం తాను కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకముతో పార్టీలో చేర్చుకున్న నర్సింగారావు, కృష్ణారావులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, కౌన్సిలర్లు లు మోర్తాడు లక్ష్మీనారాయణ, గుండోజి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎలిశెట్టి భూమిరెడ్డి, నాయకులు పుప్పాల ప్రభాకర్, టీవీ శేఖర్, పసుల కృష్ణ ప్రసాద్, బన్న రాజేష్, కొంతం నవీన్, లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ ప్రోగ్రాబి, దామ కొండయ్య, చిట్యాల సందీప్, వార్డులోని ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టు పార్టీ శ్రేణులకు ప్రధాన ఎజెండ

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ప్రజా గొంతుక న్యూస్ /ఏప్రిల్ 12 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం)

ప్రజా సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారకోసం అనునిత్యం శ్రమించడమే కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, కమ్యూనిస్టు పార్టీ తరుపున గెలిచిన ప్రజాప్రతినిధుల ప్రధాన ఎజెండాగా

ఉంటుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగరిభవన్లో శు క్రవారం జరిగిన

కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడారు. కార్మికులు, కర్షకులు, శ్రమైక జీవులకోసం ఆవిర్భవించింది సిపిఐ పార్టీ అని అన్నారు.ప్రజలను, ప్రజలకోసం పనిచేసే కమ్యూనిస్టు కార్యకర్తలను ఎల్లవేలాలా కంటికి రెప్పలాకాపాడుకుంటామని, ఉద్యమాల ద్వారా మొద్దు నిద్రపోతున్న పాలకులను తట్టిలేపుతామన్నారు.రాబోయే పార్లమెంట్లు ఎన్నికల్లో ప్రజలను అప్రమత్తం చేయాల్సిన భాద్యత కమ్యూనిస్టులపై ఉందని,

తెలంగాణలోనూ, కార్పోరేటు ఊడిగంచేస్తూ, ప్రజలమద్య కుల, ప్రాతీయ చిచ్చుపెడుతున్న బిజెపినిదేశం పొలిమేరలవరకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.సిపిఐ నియోజకవర్గ సమావేశం సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన నలుగురు

కౌన్సిలర్లు, ఫోర్ ఇంక్లెన్ జిపి తాజా మాజీ సర్పంచి, పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి కూనంనేని సిపిఐ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి ప్రాధమిక సభ్యత్వాన్ని అందజేశారు. పార్టీలో చేరిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిదులు, నాయకులు,

కార్యకర్తలు ప్రజలకు సేవలందించాలని, ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేయడంతోపాటు అవసరమైతే పెద్ద ఎత్తున ప్రజాపోరాటాల నిర్మించాలని తద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సిపిఐలో చేరిన వారిలో కౌన్సిలర్లు మాచర్ల



రాజకుమారి, బోయిన విజయ్ కుమార్, పి.సత్యనారాయణచారి, నేరెల్ల సమైక్య, మాజీ సర్పంచ్కాశీవిశ్వనాథ్, పలుపార్టీల నాయకులు, కార్యకర్తలు మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, బొతు

బాబూరావు, బొక్క శ్రీనివాస్, కర్రె వాసు, రామంచి శ్రీనివాస్, కుమారస్వామి, కుమార్, మద్దిపాక సుధాకర్, భూక్య లాలు, ఎండి. సుబాని తదితరులు ఉన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, నలిగంటి

శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, కంచర్ల జమలయ్య, వి. మల్లికార్జున్ రావు, జి. వీరస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, జక్కుల రాములు, నాయకులు ఎస్.వెంకటేశ్వర్రావు, నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, ధనలక్ష్మి, కిరణ్, మూడు గణేష్, తోట రాజు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నిర్మించిందని చెప్పుకోవడానికి గర్వంగా ఉంది

– కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేణయ్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

పదేళ్ల బీజేపీ పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేణయ్య విమర్శించారు.శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పదేళ్లలో దేశంలో ఎలాంటి మార్పు జరుగలేదని అన్ని సర్వేలు చెబుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు రేషన్ కార్డులు ఇచ్చిందన్నారు. బీజేపీ ఇప్పటి వరకు ఒక్క రేషన్ కార్డు పెంచలేదని, వృద్ధులకు, వితంతవులకు ఒక్క పైసా కూడా పెన్షన్ పెంచలేదని బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ధరలను నియంత్రిస్తామని, అవినీతిని నిర్మూలిస్తామని అన్నారు. నల్లధనాన్ని బీజేపీ వారే దోచుకున్నారన్నారు.

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని పేర్కొన్నారు. బీజేపీకి ఇంకా మేనిఫెస్టోనే లేదని, కాంగ్రెస్ మేనిఫెస్టోని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోకు ప్రజల్లో విశేష స్పందన లభిస్తోందన్నారు. బీజేపీవి అన్ని లంగా మాటలని, బీజేపీ కుట్రలన్నీ తేట తెల్లమ్ చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ విభజన చట్టంలో పొందు పరిచిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గుజరాత్ తీసుకెళ్లిపోతే బీజేపీ నాయకులు ఒక్కరు కూడా మాట్లాడలేదన్నారు. ఎయిమ్స్ లో 750 పడకలు ఉండాలి, కానీ 135 మాత్రమే ఉన్నాయని, బీజేపీ తెలంగాణకు ఏమి చేశారని ప్రజలు ఓట్లు వెయ్యాలని హేళన చేశారు.

మోడీ మూడు నల్ల చట్టాలు తెచ్చి 750 మంది రైతుల చావుకు కారణమైండన్నారు. 180 ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ కట్టిందని గర్వంగా చెప్పుకొచ్చారు. మోడీ సొంత రాష్ట్రంలో బీజేపీ నాయకుల ప్రచారాన్ని ప్రజలు అడ్డుకుంటున్నారని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందని నిలదీయండని ప్రజలను కోరారు. ఇకపై బీజేపీ మాయమాటలను, మోసాలను ప్రజలు నమ్మరని, బీజేపీ హయాంలో యువత మాదకద్రవ్యాలకు, జూదాలకు అలవాటు పడ్డారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేణయ్య వెల్లడించారు.



### టూరిస్ట్ అభ్యర్థిని కాదు స్థానిక సేవకుడిని.

# కార్మిక కుటుంబానికి చెందిన నేతను. కొప్పుల ఈశ్వర్

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

టూరిస్ట్ అభ్యర్థిని కాదని స్థానిక ప్రజల సేవకుడిని అని పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్లను కలిసి ,స్థానికంగా వున్న వ్యాపార సముదాయాలను కలియ తిరిగి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు అనంతరం మాట్లాడుతూ ,పెద్దపల్లి నియోజకవర్గం నుండి తనను భారాస అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు ఎంపీ అభ్యర్థిగా అవకాశాన్ని కల్పించారని, గతంలో తాను ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రజలకు అనేక సేవలందించానని ఈ ప్రాంత కుమ్మరి కుంట వాసుడనని ఉద్యోగరీత్యా గోదావరిఖనిలో పుట్టి పెరిగానని ఇక్కడి సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉందని గతంలో మంత్రిగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తాను టూరిస్ట్ అభ్యర్థిని కాదని స్థానిక అభ్యర్థిని ప్రజల కష్టాల్లో భాగస్వామ్యమై వారి బాగోగులు చూసుకుని ఆప్తుడుగా నిలిచి సేవలందిస్తానని అన్నారు ఇక్కడ పోటీ చేసే అభ్యర్థి అపర కుబేరులని తాను కార్మిక కుటుంబానికి చెందిన వాడనని ప్రజలు తమతో ఉండే నాయకుడిని ఆదరించి అభివానించాలని వేడుకొన్నారు వచ్చిపోయే వారితో సమస్యలు పరిష్కారం కావని స్థానికంగా ఉండి ప్రజల సమస్యలు తెలుసుకొని వా వాటి పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే వ్యక్తిగా తాను ముందు ఉంటానని అన్నారు అనంతరం వాకర్లను కలిసి పేరుపేరునా పలకరిస్తూ ఓట్లను ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు గతంలో చేపట్టిన అభివృద్ధి ప్రజలందరికీ తెలుసునని ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై ఆలోచన చేయాలని గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రస్తుతం పూర్తిగా విస్మరించారని తిరిగి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాలంటే బారస అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు అనంతరం స్థానిక కూరగాయల మార్కెట్ తో పాటు పట్టణంలోని పాలు కాలనీలలో ప్రచారం నిర్వహించి రానున్న పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మండల పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు,సింగిల్ విండో చైర్మన్ లు జూపల్లి సందీప్ రావు, మహిపాల్ రెడ్డి, మోహన్ రావు ,మహిళా నాయకురాలు దాసరి ఉష,మాజీ రైతు జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఐల రమేష్,మాజీ మార్కెట్ ఛైర్మెన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య, యూత్ అధ్యక్షులు గుడుగుల సతీష్,సీనియర్ నాయకులు సూర శ్యామ్, తిప్పారపు దయాకర్,ములుగూరి అంజయ్యగౌడ్,దీకొండ భూమేష్ ,తాళ్లపల్లి మనోజ్ గౌడ్,మైలారం నారాయణ, శ్రీనివాస్ రెడ్డి,





ఫక్కీర్ యాదవ్, కొయ్యడ అరుణ్,అన్నేడి మహిపాల్ రెడ్డి ,గౌరవ కౌన్సిలర్ లు గుర్రాల శ్రీనివాస్, బాబు రావు, కూకట్ల గోపి, రెవెల్లి తిరుపతి, గొట్టం మహేష్,పసేడ్ల సంపత్,సీనియర్ నాయకులు బోయిని ముత్యాలు, గెల్లు శ్రీనివాస్,అమ్ముల భూమయ్య, సర్వర్, సురేందర్ రెడ్డి, వహీద్,పెగడ పర్శరాములు,రఫీక్, కనవేన సతీష్,బండి సంపత్, నిశాంత్ రెడ్డి, రాంచంద్రారెడ్డి ,గెల్లు మహేందర్,నరేందర్, విజయ్, బైరగోని ప్రభాకర్, ఎల్లారావు, ఏకశీల శ్రీనివాస్, గందే మల్లిఖార్జున్, రాజేందర్,ఎంపీటీసీ శీలం శంకర్,మాజీ సర్పంచ్ లు మోరపల్లి మోహన్ రెడ్డి,శ్రావణ్, తిరుపతి, వెంకటేష్, నాయకులు గట్టు శ్రీనివాస్,ఒజ్జ శ్రీనివాస్, అంజయ్య,ఎరుకొండ రమేష్, తిరుపతి లతోపాటు పెద్ద సంఖ్యలో బారాస పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లును పరిశీలిస్తున్న సబితా ఇంద్ర రెడ్డి



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//ఏప్రిల్ 12 (చిక్కిరి శ్రీకాంత్)

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు చేవెళ్ళలో జరగనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను మాజీ శాసనమండలి చైర్మన్ శ్రీ స్వామి గౌడ్ తో కలిసి పరిశీలించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు. పి.సబితా ఇంద్రా రెడ్డి

## గొల్లూరి శ్రీశైలం కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీకాంత్



తెలంగాణ అసైన్డ్ భూమి సమితి
రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//ఏప్రిల్ 12 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొల్లూరి శ్రీశైలం కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చిక్కిరి శ్రీకాంత్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇలాగే మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకమైన హెూదాలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## చెంచు పెంటల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ ఉదయ్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

త్వరలో జరగబోయే నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల, అమ్రాబాద్ మండలాల్లోని ఫరహాబాద్, కుడిచింతల బయలు, సార్లపల్లి గ్రామాల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. తాగునీరు, ఫర్నీచర్,మరుగుదొడ్లు సమకూర్చాలన్నారు.

చెంచుపెంటల్లో మొదటిసారి గత అసెంబ్లీ ఎన్నికల్లో నిర్వహించిన పోలింగ్ కేంద్రాలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేలా వసతులను కల్పించాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

ఆయనవెంట అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతకు న్యాయం బీజేపీతోనే సాధ్యం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మాజీఎంపి భువనగిరి పార్లమెంట్ బీజేపీఅభ్యర్థి బూరనర్సయ్యగౌడ్ పార్లమెంట్ పరిదిలోని వివిదమండలాలోని గ్రామలలో పర్యటించి చెనేతకు భరోసా కార్యక్రమంలో పాల్గొన్నారు. పోచంపల్లి,కొయ్యలగూడెం,చౌటుప్పల్ మున్సిపాలిటీ,నారాయణపురం,పుట్టపాక,గట్టుప్పల్ చండూరు,మునుగొడు,చిట్యాల,రామన్నపేట,బోగారం,సిరిపురం,వెల్లంకి మొదలగు గ్రామలలో చేనేత కుటింబాలను కలిసి వారికి న్యాయంచేసే దిశగాభరోసా ఇవ్వడంజరిగినది. కేంద్రప్రభుత్వం నుండి చేనేత సహకార సంఘాలకు,కార్మికులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది కాని రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయలేక చెనేత సంఘాలకు,చేనేత కార్మికులకు చాల అన్యాయం చేసిందని తెలిపారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. కేంద్రంలోబీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత చేనేత సంఘాలకు అండగా ఉంటుందని ఆయన అన్నారు. నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అందుతున్నాయని అన్నారు. నరేంద్రమోడీని మల్లిఒక సారి ప్రదానిని చేయాలని కమలం పూవు గుర్తుకు ఓటువేసి భువనగిరి ఎంపిగా నన్నుఆశీర్వదించాలని నన్ను గెలిపించాలని కోరారు. చేనేత సమస్యలు తీర్చడానికి నావంతు కృషి చేస్తానని అన్నారు. చేనేత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.

## వధూవరులను ఆశీర్వదించిన పాత్రికేయులు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం సిరిపురం గ్రామంలో కంభంపాటి సునందరావు–జ్యోతి దంపతుల కుమారుడు కంభంపాటి గురుమూర్తి, నీఖిత ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న వి వి బి 9 న్యూస్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి తోటపల్లి తిరుపతిరావు మరియు ప్రజా గొంతుక న్యూస్ మధిర నియోజకవర్గం (ఆర్ సి )ఇంచార్జ్ ఇరుగు పుల్లారావు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్/రామగుండం

యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి, కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపోందిన వాల్ పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే విధంగా రూపోందించిన ఈ వాల్ పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపోందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత కమిషనరేట్ కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సాధు రమేష్ రెడ్డి వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన



కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ చౌహన

ప్రజా గొంతుక :శంషాబాద్

కాంగ్రెస్ యువజన నాయకులు మ%శీ%గీలాల్ చౌహన శుక్రవారం ఖమ్మంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు సాదు రమేష్ రెడ్డి వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు సాదు రమేష్ రెడ్డి తుమ్మల రాజ్యానికి సైన్యాధిపతి స్నేహ శైలి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం నమ్మిన వారి కోసం ప్రాణాల నిమిత్తం లెక్కచేయకుండా ముందడుగు వేసే అన్నగారైన సాధు రమేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు అలాగే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేసే గుణం కలవాడు కావున అతనిని మన ప్రభుత్వం గుర్తించి మంచి పదవి కట్టబెట్టి మరింత సేవ చేసి భాగ్యం కల్పించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు అలాగే అతనికి భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు కల్పించాలని కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ జోహాన్ తెలియజేసినారు

## దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132- జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర శివ వీరాంజనేయ స్వామి దేవస్థానం 20వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు.

ఆ అన్నపూర్ణ విశ్వనాథ స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, ఆలయ కమిటీ సభ్యులు జయరాం రెడ్డి, కృష్ణారావు, రాఘవేందర్ రావు, బీరప్ప, శ్రావణ్ కుమార్, మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు, దేవేందర్, స్థానిక నాయకులు కాలే నాగేష్, కాలే గణేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణం వల్ల ఆత్మహత్య చేసుకున్న మహిళ

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లోని చిన్నకల్వల గ్రామానికి చెందిన ఏరుకొండ ప్రేమల (55)గత ఆరు నెలలనుంచి రొమ్ము కాన్సర్ తో బాధపడుచు ,హాస్పిటల్ లో చూపించిన తగ్గడం లేదని మనస్థాపానికి గురై శుక్రవారం రోజున చిన్న కల్వల గ్రామంలోని తన గృహములో చున్నీ తో ఉరివేసుకొని మృతి చెందినది. మృతురాలికి ఇద్దరు కొడుకులు కాగా గత రెండు సంవత్సరక్రితం పెద్దకొడుకు మృతి చెందినాడు. భర్త ఏరుకొండ మొగిలి పిర్యాదు పై కేసు నమోదు చేసుకున్నామని ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

## సెల్ ఫోన్ అప్పగింత ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...




మండల కేంద్రానికి చెందిన దాస హరి ఎనిమిది నెలల క్రితం సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు పోలీస్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టారు సెల్ఫోన్ ఆచూకీ లభించడంతో శుక్రవారం ఎస్సై బి శివప్రసాద్ దాన్ని హరి కి అప్పగించారు.

## హనుమాన్ దీక్ష చాలా పవిత్రమైంది



అన్నదానం మహా పుణ్యకార్యం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:

హనుమాన్ దీక్ష చాలా ప్రయత్నమైందని దీక్షలో ఉన్న భక్తులు ప్రతిరోజూ ఉపవాసం ఉండడం ఎంతో అభినందనీయమని అన్నదానం మహా పుణ్యకార్యం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ స్వప్న దంపతులు అన్నారు.శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో కోళ్ల రవి గౌడ్ స్వప్న దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయడంతో పాటు గ్రామంలోని హనుమాన్ విగ్రహాలకు చందనం వేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ భక్తులు మాల వేసుకోవడంతో పాటు హనుమాన్ జయంతి వరకు దీక్షలో ఉండడం చాలా పుణ్యకార్యమని అన్నారు.ఆంజనేయస్వామి భక్తులు హనుమాన్ జయంతి రోజు వరకు దక్షణ కొనసాగించడం అనవయితీ అన్నారు.ఆంజనేయస్వామికి కొంగుబంగారమైన కొండగట్టు అంజన్న స్వామి ఆరాధ్య దైవం అని వారు అన్నారు.ఈ సందర్భంగా భక్తులతో పాటు ప్రజలకు మహానదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భిక్షలో పాల్గొన్న స్వాములు కొన్నె సతీష్ కుమార్,కందుల అనిల్ కుమార్, మరాటి శ్రీశైలం,కోళ్ల సందీప్ గౌడ్, కోళ్ల సూర్య తేజ గౌడ్,నోముల మహేందర్,ద్యావరా మహేష్,పేర్ని అనిల్,అడ్డురి అనిల్,నితిన్, నాగరాజు,నాగరాజు.కె,రాజు వివిధ గ్రామాల స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బీజేపి మండల ప్రధాన కార్యదర్శి భూమి వినోద్



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణంలో శుక్రవారం రోజున జరిగిన కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఎర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జోగన్ పల్లి గ్రామానికి చెందిన మండల ప్రధాన కార్యదర్శి, బిజెపి ఐటి సెల్ కోర్ కమిటీ మెంబర్ భూమి వినోద్,గ్రామ బూత్ అధ్యక్షులు సట్ట రాజేష్ లకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి నియోజక వర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు చేతుల మీదగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నిబంధనలు సడలించి రైతుల మొత్తం వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలో రైతులు పండించిన మొత్తం వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి నిబంధనలు సడలించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం రోజున శుక్రవారం రోజున సిపిఎం బృందం జనగామ వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి జనగాం వ్యవసాయ మార్కెట్లో జరుగుతున్న కొనుగోలు తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ జనగామ జిల్లాలో రైతులు లక్షల రూపాయలు అధిక వడ్డీలకు తెచ్చి వరి పంట వేయగా భూగర్భ జలాలు తగ్గి జిల్లాలో 40 శాతం వరకు పరిపంట ఎండిపోయిందన్నారు.దీనికి తోడు రైతులకు పండించిన కొద్దిపాటి పంట సక్రమంగా కొనుగోలు జరగపోవడంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులలోకి పంపిస్తే తేమ పేరుతో,తాలు పేరుతో కొంతమంది రైస్ మిల్లర్లు రైతులను మోసం చేస్తున్నారని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించి ట్రాన్స్పోర్ట్,గోనెసంచుల ఇబ్బందులు రాకుండా జిల్లా అధికార యంత్రాంగం ముందు చూపుతో చర్యలు చేపట్టాలని కోరారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి రైతు ధాన్యం కొనుగోలు చేయాలని అదేవిధంగా డబ్బులు సకాలంలో రైతుల ఖాతాలలో జమ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.జనగాం మార్కెట్లో గత రెండురోజుల క్రితం జరిగిన ఘటనల వలన శుక్రవారం జనగామ మార్కెట్లో వ్యాపారస్తులు కొనుగోలు బంద్ చేయడం జరిగింది.దీనివలన మొక్కజొన్నలు, చింతపండు తెచ్చిన రైతులు



అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.జిల్లా అధికారులు వ్యాపారస్తులతో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా రైతులు నష్టపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి,సింగార రమేష్,బూడిద గోపి,పోత్కనూరి ఉపేందర్,మంగ బీరయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//ఏప్రిల్ 12 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి గార్లతో కలిసి సమావేశంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి.

ఈ సందర్భంగా అనిత రెడ్డి గారు మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని మహేశ్వరం నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున మెజారిటీ తీసుకురావాలని బూత్ కమిటీ సభ్యులకు తెలియజేశారు.... ఏ సమస్య ఉన్న , బూత్ కమిటీలలో ఏ ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని చెప్పుకుంటూ.... ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ కోసం బలంగా పనిచేసే విధంగా చూడాలని..... రాహుల్ గాంధీ గారు ప్రవేశపెట్టిన గ్యారెంటీలను ప్రజల దృష్టికి తీసుకురావాలని కోరారు.... ప్రతి బూతు కమిటీ సభ్యుడు వారికి కేటాయించిన ఓటర్లను ప్రతి రోజు కలిసి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు...

ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, ఉమెన్ కమిషన్ నేరెళ్ళ శారద గారు,బడంగ్పేట్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, మండల స్థాయి ప్రెసిడెంట్లు, డివిజన్ స్థాయి ప్రెసిడెంట్లు, గ్రామ శాఖ



అధ్యక్షులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చౌదర్పల్లి సతీష్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా లింఘాల ఘనపురం మండలం మాణిక్యాపురం గ్రామానికి చెందిన చౌదర్పల్లి సతీష్ నియామకం అయ్యారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి గడప గడపకు తెలియజేయడంతో పాటు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలను ఏకం చేసి తన

వంతుగా బీజేపీ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని సతీష్ తెలిపారు.తన నియామకానికి సహకరించిన ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ కి,ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దివాకర్ కి,బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి,ఓబీసీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు,ప్రస్తుత రాష్ట్ర నాయకులు గుజ్జుల నారాయణ,బీజేపీ సీనియర్ నాయకులు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ సీపీఎం




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లోబీజేప,కాంగ్రేస్,బిఆర్ఎస్,పార్టీల అభ్యర్థుల్ని ఓడించి నిరంతరం ప్రజల కోసం పోరాడే సీపీఎం అభ్యర్జిని గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యులు ప్మెల్లఆశయ్య పిలుపునిచ్చారు.శుక్రవారం చౌటుప్పల్ మండల పరిదిలోని పంతంగి గ్రామంలో సీపీఎం గ్రామశాఖ జనరల్ బాడి సమావేశం అంతటిఆశోక్ ఆద్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశనికి ముఖ్యఅతిదిగా హజరైన ఆశయ్య మాట్లాడుతు దేశంలో ఒక వైపు మతోన్మాద విదానాలు, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి ధరలను విపరితంగా పెంచి ప్రజలపై తీవ్రమైన భారలు వేస్తున్న బీజేపీకి ఎన్నికల్లో తగినబుద్ది చెప్పాలన్నారు.అదేవిదంగా కాంగ్రేస్ ప్రభుత్వం రాష్టంలో ఆదికారంలోకి వచ్చినప్పటికి తీవ్రమైన కరువుతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో పుర్తిగా వైపలైం చెందిందని కాంగ్రేస్ కు కూడ ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పాలన్నారు.సీపీఎం ఎంపి అభ్యర్జి ఎండి జహంగీర్ కు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలనికోరారు.ఈసమావేశంలో జిల్లా కమిటి సభ్యులు బూరుగు క్రిష్ణారెడ్డి,మండల కార్యదర్శిగంగాదేవిసైదులు,కీసరనర్సిరెడ్డిచీరికసంజీవరెడ్డి,బోయయాదయ్య, బీమిడిప్రభాకర్,సుక్కముత్తమ్మ,బోయనరసింహా,నందగిరివసంత,బద్దంఅంజయ్య,కందాలరవిందర్రెడ్డి,చీరికఅలివేలు,నరసింహా,యాదయ్య,రాజేశ్,శ్రీకాంత్,భగత్సింగ్,లింగస్వామి,మహేశ్,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ నీ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తుంటాం



బెల్లంపల్లిలో కార్యకర్తల సమావేశంలో.ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా.బెల్లంపల్లి శుక్రవారం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని.పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లోని ఎమ్మెల్యేలతో కలిసి కన్నాల తిరుమల హిల్స్ ఆర్పి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి అధ్యక్షతన పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినారు.పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ. కృష్ణని రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో పెద్దపెల్లి పార్లమెంటు ముందుండాలని కార్యకర్తలకి పిలుపునిచ్చినారు ప్రతి ఒక్క నియోజకవర్గానికి సైనికుల పనిచేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి నీ చేసేవరకు పోరాడాలని పేర్కొన్నారు వంశీకృష్ణ యువ నాయకుడు గడ్డం ఫ్యామిలీ పెద్దపల్లి నియోజకవర్గంలోని ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుదని కాకా వెంకటస్వామి మాజీ మంత్రి బెల్లంపల్లి ఎమ్మెల్యే.వినోద్ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఈ ప్రాంతం ప్రజలకి ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు , వివేక్ వెంకటస్వామి , రాజ్ ఠాకూర్ , పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు , మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావు, ఐ ఎన్ టి సి జాతీయ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ జిల్లాలోని ఎంపీటీసీలు జడ్పిటిసిలు మున్సిపల్ చైర్మన్లు.కాంగ్రెస్ పార్టీ.నాయకులు ,నాయకురాలు,ప్రతినిధులు కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నరు.







# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

- రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలి
- భువనగిరి నియోజక వర్గ పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

బీఆర్ఎస్ బిజెపి పార్టీలకు షాక్ ఇచ్చేలా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఇవ్వాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ మైదానంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ జనగామ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని అమలుకు నోచుకుని హామీలు ఇచ్చి కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని లక్షల కోట్ల రూపాయలు అవినీతి చేసి దోచుకున్నారని ప్రజలు దాన్ని గమనించి టిఆర్ఎస్ ను బొంద పెట్టారని ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిందని సీఎం రేవంత్ నేతృత్వంలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి బీజాలు పడుతున్నాయన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా దేశంలో రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయాలని తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని ఇంకా అభివృద్ధి చేసుకోవచ్చున్నారు.భువనగిరి పార్లమెంట్ ఎన్నికల బాధ్యతల తనకు చెప్పారని తన బాధ్యతను మన బాధ్యతగా భావించి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.తను ఎంపీగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని ఇకముందు కూడా ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నా అనే విషయం మర్చిపోవద్దని కార్యకర్తల్లో జోష్ నింపారు.పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ చూసి బీఆర్ఎస్,బిజెపిలకు మైండ్ బ్లాంక్ అవ్వాలని అంత మెజారిటీ ఇవ్వాలని కోరారు.

పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.......

గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో విధేయుడుగా పనిచేస్తూ నేడు పార్లమెంట్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో ఏ విధంగా కష్టపడ్డారో అదే విధంగా కష్టపడి తనను పార్లమెంటుకు పంపాలని తద్వారా తెలంగాణ గలాన్ని పార్లమెంట్లో వినిపిస్తానని భువనగిరి పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీతో సాధ్యం చేసుకుందామని అన్నారు.

డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.......

బారాస ఎమ్మెల్యే పల్లా దొడ్డిదారిన ఎమ్మెల్యే గా గెలిచిన వ్యక్తి అని,నైతిక విజయం తనదే అని మరో మారు అన్నారు.భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే ఉన్నారని జనగామ నియోజకవర్గంలో తాను ఓడిపోయినా కూడా నైతిక విజయం తనదే అని అదే స్ఫూర్తితో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి బూత్ నుండి 500 ఓట్ల మెజారిటీ కాంగ్రెస్ పార్టీకి తీసుకురావాలని ప్రతి కార్యకర్త నాయకులు బూత్ స్థాయిలో కష్టపడి పార్లమెంట్ అభ్యర్థి చామల్ కిరణ్ కుమార్ రెడ్డిని పార్లమెంటుకు పంపాలని తెలిపారు.ఈ ఎన్నికల అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నందున పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.పలు గ్రామాలు మండలాల నుంచి సుమారు 200 మంది కార్యకర్తలు డిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి డిసిసి అధ్యక్షులు కొమ్మూరి,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ట్రైనింగ్ సెషన్ ఇంచార్జ్ పవన్ మల్లాడి ,ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల జనగామ నియోజకవర్గ సమన్వయ కర్త మరికంటి భవాని రెడ్డి,మాజీ శాసనసభ్యుడు నాగపురి రాజలింగం గౌడ్,పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,కొమరవెల్లి దేవస్థానం కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి,యువజన కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ ,మద్దూరు మండల జడ్పిటిసి గిరికొండల్ రెడ్డి,జనగామ మండల జడ్పిటిసి నిమ్మతి దీపికా రెడ్డి,ప్యాక్స్ ఛైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,నీల పద్మ- మహిళా కాంగ్రెస్ స్టేట్ కో ఆర్డినేటర్,జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జాఫర్ షరీఫ్,సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ నవీన్ పెట్టం,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గంగం నర్సింహారెడ్డి,జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి ,మున్సిపల్ మాజీ ఛైర్మన్ వేమళ్ల సత్య నారాయణ రెడ్డి,ఎర్రమల్ల సుధాకర్,మాజీ వైస్ ఛైర్మన్ కంచ రాములు,ఆలేటి సిద్దిరాములు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,నర్మెట్ట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ,బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి,తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి,చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి,చేర్యాల పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవి,మద్దూర్ మండల అధ్యక్షుడు మ్యాక మల్లేశం,ధూల్మిట్ట మండల అధ్యక్షుడు కోల సాయిలు,కొమురవెల్లి మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్,జనగామ మున్సిపల్ కౌన్సిలర్లు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రామచంద్రం,గంగరబోయిన మల్లేష్,రామగళ్ల అరుణ విజయ్,ముస్త్యాల చందర్,మల్లవరం అరవింద్,బొట్ల శ్రీనివాస్, చేర్యాల కౌన్సిలర్ లు ఉడుముల ఇన్నమ్మ భాస్కర్ రెడ్డి,చెవిటి లింగం, తుమ్మలపల్లి లీల -సంజీవులు,ముస్త్యాల తార యాదగిరి,అడెపు నరేందర్,,సందుల సురేష్ జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దాసరి క్రాంతి కుమార్,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కమలాకర్,ఎన్.ఎస్.యు.ఐ స్టేట్ కార్యదర్శి అనిరుధ్,జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్,గొలుసుల దుర్గేశ్,అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,సేవాదళ్ సభ్యులు,ఎస్సీ సెల్,ఎస్టీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్రొత్త హ్యాండ్ బాల్ సంఘానికి జిల్లా ఒలింపిక్ సంఘానికి సంబంధం లేదు

//ప్రజాగొంతుక న్యూస్ //ఉమ్మడి ఆదిలాబాద్ క్రైమ్ ప్రతినిధి//ఏప్రిల్ 13//

మంచిర్యాల జిల్లా వివేకావర్ధిని డిగ్రీ కాలేజిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అత్యవసర సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశములో ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇదే నెల ఏడవ తేదీన మూన్ లైన్ బ్లాంకెట్ హోటల్ శ్రీరాంపూర్ లో హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగినవని ఈ క్రొత్తగా ఏర్పడిన హ్యాండ్ బాల్ అసోసియేషన్ కు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కు ఎలాంటి సంబంధం లేదని గత కొన్ని సంవత్సరంల నుంచి ఎంతో మంది క్రీడాకారులను తయారు చేసి రాష్ట్ర, దేశంలోనే ఎంతో మంది క్రీడా కారులను తయారు చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కమిటీ ప్రెసిడెంట్ గోనె శ్యామ్ సూందర్, జనరల్ సెక్రటరీ కనపర్తి రమేష్, కోశాధికారి అలుగువెల్లి రమేష్ రెడ్డి ఉన్న హ్యాండ్ బాల్ అసోసియేషన్ కు మాత్రమే ఒలింపిక్ అసోసియేషన్ మరియు స్పోర్ట్స్ అథారిటీ అనుబంధం ఉందని తెలిపారు. క్రొత్తగా ఎన్నికలు నిర్వహించి ప్రధాన సెక్రటరీ అయిన పెంచర్ల శ్రీధరకు సంబంధించిన హ్యాండ్ బాల్ అసోసియేషన్ కు ఒలింపిక్ సంఘాని మరియు జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి గాని ఏలాంటి సంబంధం లేదని, క్రీడ స్పోర్ట్స్ అథారిటీ మరియు ఒలింపిక్ సంఘంలతో గుర్తుంపు లేని అనాదికారిక క్రీడా సంఘాల కార్యక్రమంలలో ఒలింపిక్ కమిటీ సభ్యులు పాల్గొనరాదని, భవిష్యత్తు లో ఇలాంటి క్రీడ సంఘాలు పెట్టి క్రీడా కారులను అయోమయం చేసే క్రీడ సంఘాలపై చర్యలు తీసుకుంటామని ఒలింపిక్ కమిటీ సభ్యులు తీర్మానం చేసారు. ఈ



కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఒలింపిక్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఈ రామ్ చందర్, ఎం శ్రీనివాస్, కార్యదర్శి ప్రాన్సిస్ జోసెఫ్, కోశాధికారి కనపర్తి రమేష్, జాయింట్ సెక్రటరీ పుల్లూరి సుధాకర్, కమిటీ సభ్యులు లింగంపల్లి శరత్ బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుల ఇంటింటి ప్రచారం

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం:

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే గొంతు గా ఉన్న భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ కోరారు. శుక్రవారం రోజున సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించాలని సిపిఎం ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ హాజరై మాట్లాడుతూ ఎండి జహంగీర్ గత 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ త్రాగునీరు సాగునీరు మూసి నదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన గొప్ప ప్రజానాయకుడు జహంగీర్ అన్నారు. నీతి నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజా పోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి జహంగీర్ అన్నారు. భువనగిరి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని కమ్యూనిస్టులు నడయాడిన ఈ గడ్డలో వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా నాయకునిగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి జహంగీర్ అన్నారు. సిపిఎం పార్టీ పోరాటాల ఫలితంగా పేదలకు భూములు ఇండ్ల స్థలాలు సాధించి పెట్టారన్నారు. నేడు ప్రజలు వాటిని అనుభవిస్తున్నారన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల



పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్న జహంగీర్ సుత్తి కోడల నక్షత్రం గుర్తుపైన రాజకీయాలకతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్ మండల నాయకులు పర్వతం నరసింహులు కంత్రి ఐలయ్య ఉమా కవిత వరలక్ష్మి లక్ష్మి వసంత విజయ తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ బూత్ అధ్యక్షుల విజయ

# సంకల్ప సమ్మేళనానికి తరలిన బీజేపీ శ్రేణులు

-ఆరూరి రమేష్ ను అధిక మెజార్టీ తో గెలిపించాలి
-నియోజకవర్గ కన్వీనర్ పూసలా శ్రీమాన్

తొర్రూర్ ఏప్రిల్ 12(ప్రజా గొంతుక )

వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కాంక్షిస్తూ ఈరోజు మడికొండ సత్యసాయి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన వరంగల్ పార్లమెంట్ పోలింగ్ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి తొర్రూరు మండలం నుండి బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళడం జరిగింది. స్థానిక అన్నారం రోడ్డు ఆర్చ్ వద్ద బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మరోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని, ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ ప్రదాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ పార్లమెంటు అభ్యర్థి అరూరి రమేష్ ని అత్యధికమెజారిటీతో

గెలిపించి ప్రదాని నరేంద్ర మోడీ కి కానుకగా అందించేందుకు బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.

వరంగల్ పార్లమెంటు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఈసారి బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలనికోరారు. స్థానికుడైన అరూరి రమేష్ ని గెలిపిస్తే మోడీ సహకారంతో వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి క్రృషి చేస్తారని తెలిపారు.

కేంద్రంలో 400 వందల సీట్లతో బీజేపీ మూడో సారి అఖండ విజయం సాధించడం




ఖాయమని, తెలంగాణ లో విశేషమైన స్పందన వస్తుందని ఈసారి 12సీట్లు గెలిచి చరిత్ర సృష్టించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ కమిటీ అధ్యక్షులు, వివిధ మోర్చాల భాద్యులు పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, గట్లభరత్, సిహెచ్. విజయ్ కుమార్, వినయ్ శర్మ ఆర్. రాజకుమార్, కాగు నవీన్, గట్టు రాంబాబు, విష్ణు వర్ధన్ చారి, సందీప్, శ్రీనివాస్, శ్రీనాథ్, ఛలపతి రాజ్, భషీర్, యాకన్న, సురేష్, శివ, తేజస్, సునిల్, శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## తల సేమియా వ్యాధి సోకి తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు

# త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## -ఏర్పాటు చేసిన చైర్మన్ మాడపతి పరమేశ్వరి

ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో

తల సేమియా వ్యాధి సోకి తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు రక్తదానంతో కొంత ఉపశమనం లభిస్తుందని త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మాడపతి పరమేశ్వరి తెలిపారు. శుక్రవారంశంషాబాద్ మున్సిపాలిటీ శంషాబాద్ ఆర్.బి.నగర్ లో సిద్దేశ్వర నివాసంలో మాడపతి పరమేశ్వరి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 80 మందికి పైగా రక్తదానం చేయడం జరిగిందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమానికి

బిఆర్ఎస్ నాయకులు తీగల శివకుమార్ ముదిరాజ్ విచ్చేసి తలసేమియా వ్యాధిగ్రస్తులకు మద్దతుగా రక్తదానం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాడపతి పరమేశ్వరిమాట్లాడుతూ... దీర్ఘకాలికంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు నా వంతు సహాయంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తం అందించడం నా పూర్వజన్మ సుకృతము అని సూచించారు. అంతేకాకుండా రక్తదాన శిబిరానికి స్వచ్ఛందంగా దాదాపు 80 మంది వరకు రక్తదానం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. తలసేమియా బాధితులకు రక్తదాన శిబిరంతో కొంత ఉపశమనం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దీంతోపాటు విద్యార్థులు, యువత పోరాటాలు కాకుండా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. సమాజంలో రక్తదానం చేయడంలో యువత, విద్యార్థులు, ప్రజలకూ అవగాహన లేకపోవడం వల్ల రక్తదానం చేయడంలో ముందుకు రావడం లేదన్నారు. రక్తం కొరతతో ప్రతిరోజు చాలామంది




చనిపోతున్నారని, ఇటు వంటి వారికి రక్తం అందించడంలో ప్రతీ ఒక్కరి పాత్ర ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుడల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, సురేష్ ముద్రాజ్, కావేటి విశ్వనాథ్, మిట్ట సందీప్ రెడ్డి, ఇర్ఫాన్కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన జోగన్ పల్లి బి.అర్.ఎస్ నాయకులు





ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణంలో శుక్రవారం రోజున జరిగిన కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఎర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జోగన్ పల్లి గ్రామానికి చెందిన బి.అర్.ఎస్ నాయకులు ఏడుమల మురళీధర్ రెడ్డి, ఎల్పుల అంబేద్కర్, పల్లికొండ రాములు లకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి నియోజక వర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు చేతుల మీదగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, జోగన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బిట్కూ సహదేవ్, యూత్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతవేని శేఖర్, గౌతం రెడ్డి, బద్దం నారాయణ, సుదర్శన్, గంగాధర్, హరీష్, శంకర్, అశోక్, రవి, శేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ యూత్ గర్జన సభను విజయవంతం చేయాలి

## జర్నలిస్ట్ ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు పిట్టల మధు సూదన్ పటేల్.

ప్రజా గొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్. ములుగు ఏప్రిల్ 12,



ఈనెల 14 న (ఆదివారం) కరీంనగర్ లో జరిగే పటేల్ యూత్ గర్జన సభ విజయ వంతం చేయాలని మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు పిట్టల మధు సూదన్ పటేల్ శుక్రవారం కోరారు. పటేల్ యూత్ గర్జన సభ లో పలు అంశాలపై చర్చ అనంతరం పటేల్ గెజిట్ కోసం

గ్రామస్థాయి నుండి, మండలం, డివిజన్, జిల్లా, ప్రెస్ అఫ్ గవర్నమెంట్ వరకు గెజిట్ కోసం కావలసిన, పత్రాలు, వాటి పూర్తి వివరాలు కులం కుశంగా చర్చ ఉంటుందన్నారు. ఇకనుండి ప్రతి మున్నూరు కాపు కులస్తులకు పటేల్ పేరు తప్పనిసరిగా గెజిట్ తీసుకొస్తా మని, అలాగే వివిధ గ్రామాల నుండి హైదరాబాద్ వరకు వెళ్లి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు వేరువేరుగా వెయ్యి మంది తో కూడిన బాలికల హాస్టల్ వసతి గృహం ఏర్పాటు కు తీర్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మున్నూరుకాపు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## జన వికాసం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




## -దాత వేముల వెంకన్న

పెద్ద వంగర ఏప్రిల్ 12 (ప్రజా గొంతుక )

పెద్ద వంగర మండలం ఉప్పరగూడెం గ్రామంలో బాల వికాస ఆధ్వర్యంలో (జన వికాసం) చలివేంద్రంను గ్రామపంచాయతీ ముందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్బంగా ధాత వేముల వెంకన్న మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు ముదరడంతో కూలిపోయే వారు, ప్రయాణించేవారు, ఆటో డ్రైవర్స్, ప్రజలందరూ త్రాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దుంపల కుమారస్వామి, జన వికాస కోఆర్డినేటర్ జై. శైలజ, ఎం. సరిత, వేముల బిక్షం, పెద్ది వెంకటేశ్వర్లు, అని శెట్టి రమేష్, సోమ పద్మ, బైన మేనక కాటూజు ఉమారాణి, కరోబార్ రవి, వేముల సాంబలక్ష్మి, జన వికాస మహిళ సంఘాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ లో ఎమ్మెల్యే వివేక్ ఆధ్వర్యంలో.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీజేపీ పార్టీ నాయకులు




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో శుక్రవారం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన. రెల్లిసంగం సభ్యులు దాదాపు రెండు వందల మంది మహిళలు యువకులు కార్మికులు స్వచ్ఛందంగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి యువనాయకుడు వంశీకృష్ణ వివేక్ కు మద్దతుగా పార్టీలో చేరినారు వీరికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పార్టీ కండువా కప్పి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా. గడ్డం వివేక్ మాట్లాడుతూ వంశీకృష్ణ గెలుపుకోసం పార్టీలో చేరిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ. కాక. కుటుంబం ఎప్పుడు మీవెంటే ఉంటుంది మీ కష్ట సుఖాల్లో ఎప్పుడు పాలుపంచుకుంటుంది వంశీకృష్ణ ఎంపీ గా గెలిస్తే పెద్దపల్లి పార్లమెంట్ అనేక రకాలుగా పాభివృద్ధి చెందుతుంది పారిశ్రామి కంగా అభివృద్ధి చెంది యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక



## ఎంపీ కవిత గెలుపు ద్వారానే పార్టీ మారిన వారికి తగిన బుద్ధి చెప్పాలి



### -మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ కవిత గెలుపు ద్వారానే పార్టీ మారిన వారికి తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలోని వివిఆర్ ఫంక్షన్ లో నిర్వహించిన టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కవిత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మాయమాటలతో అధికారులకు వచ్చిందని వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి నేడు హామీల ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. అదేవిధంగా పార్టీ కార్యకర్తలను, గెలిపించిన ప్రజలను నట్టేట ముంచి, మోసం చేసి తెల్లం వెంకట్రావు పార్టీ మారారని, ఇందుకు తగ్గట్టుగా పార్టీ కార్యకర్తలు పనిచేసి భద్రాచలం నియోజకవర్గం లో ఎంపీ కవితకు అత్యధిక మెజారిటీని ఇచ్చి, పార్టీ మారిన వారికి తగిన బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మాలోత్ కవిత గెలుపు ద్వారానే తెలంగాణ అస్తిత్వం తెలంగాణ బలం తెలంగాణ గళం పార్లమెంటులో వినపడుతుందని,రాష్ట్రంలో ముందుగా గెలవబోయే సీటు మహబూబాద్ పార్లమెంటు స్థానం అని అన్నారు.కార్యకర్తలు అధైర్య పడవద్దు.భద్రాద్రి శ్రీరామచంద్రుడు ఆశీస్సులతో ముమ్మాటికీ గెలిచేది మాలోత్ కవితనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావులపల్లి రాంప్రసాద్, సాగి శ్రీనివాసరాజు, ఎంపీపీ రేసు లక్ష్మి, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి, ఎండి జానీ పాషా, సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ గారిని ప్రధాని కావడం ఖాయం: తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క

### రాహుల్ గాంధీ గారికి తోడుగా మన ప్రియతమ నాయకుడు కావాసి లక్మా ను పార్లమెంట్ కు పంపాలి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 12: ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, భూపాలపట్నం మండలంలోని, మద్దేడు ,దమ్మూరు, నర్సపల్లి లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కావాసి లక్మ ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన తెలంగాణా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.

అనంతరం బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి సీతక్క మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ద్వితీయ శ్రేణి పౌరులుగా బతికే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అల్లర్లు, ఘర్షణలు జరిగితే పాలకులు అణచివేసే వారని కానీ, పాలకులుగా ఉన్నవారే ఘర్షణలకు కారణమవుతున్నారంటూ, మణిపూర్ గుజరాత్ ఘటనల్ని ఉదహరించారు. ఇది దేశ శ్రేయస్సుకు మంచిది కాదని బీజేపీకి దేశ ప్రయోజనాల కంటే, సొంత ప్రయోజనాలే ముఖ్యమని ఆరోపించారు. బీజేపీ పాలనలో దేశం తిరోగ మనం బాట పట్టిందన్నారు. రాహుల్ గాంధీ కావాలను కుంటే యూపీఏ పదేళ్ల కాలంలోనే ప్రధానమంత్రి అయ్యేవారని, కానీ ఏనాడూ ఆయన పదవిని ప్రేమించలేదని మంత్రి సీతక్క అన్నారు. ప్రజలను ప్రేమించడం, ప్రజలందరిని కలిపి ఉంచడమే ఆయన లక్ష్యమన్నారు. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ




కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టారని ఆ తర్వాత మణిపూర్ నుంచి గుజరాత్‌కు రెండో విడత యాత్ర పూర్తి చేయడం జరిగిందని ఘర్షణలు చోటుచేసుకుంటున్న మణి పూర్‌కు ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి వెళ్లలేదని సీతక్క గారు అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కావసి లక్మ ని భారీ మెజార్టీ తో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ లు, జిల్లా పరిషత్ చైర్మన్ లతో పాటు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇటిక్యాలరైల్వేస్టేషన్,లో అన్ని ప్రాంతాల ఎక్స్ ప్రెస్ రైళ్లలో

## వెళ్లే వారికి కొత్తగారిజర్వేషన్,కౌంటర్ ఏర్పాటు...

స్టేషన్,మాస్టర్,భగీరథమీనా వెల్లడి.

ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

ఇటిక్యాల. హైదరాబాదులోని దక్షిణ మధ్యరైల్వేడివిజన్,పరిధిలో ఇటిక్యాల రైల్వే స్టేషన్ ఉంది.దక్షిణమధ్య రైల్వే డివిజన్ పరిధిలో పలు రకాల ఎక్స్ ప్రెస్ రైళ్లను దక్షిణ మధ్యరైల్వే అధికారులునడిపిస్తున్నారు.

సుదూర ప్రాంతాలకు, పట్టణ ప్రాంతాలకు ఎక్స్ ప్రెస్ రైళ్లలో ప్రయాణించే ప్రయాణికుల ప్రయాణ సౌకర్యం కోసం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఇటిక్యాల రైల్వే స్టేషన్ లోప్రయాణికులసౌకర్యం కోసం, అన్ని ప్రాంతాల ఎక్స్ప్రెస్,రైళ్లలోరిజర్వేషన్ టికెట్లను మరియు రిజర్వేషన్ సీట్లను బుక్ చేసుకుని ఎక్స్ ప్రెస్ రైళ్లలో ప్రయాణించే వారి సౌకర్యం కొరకైఇటిక్యాల రైల్వేస్టేషన్,లోరిజర్వేషన్ల టికెట్ బుకింగ్ కౌంటర్ ను గత (4)రోజులనుండి ఏర్పాటుచేయడంజరిగిందనిఇటిక్యాలరైల్వేస్టేషన్ మాస్టర్ భగీరథ మీనా మీడియాకుతెలియజేశారు. ఇటిక్యాల రైల్వే స్టేషన్ లో ప్రయాణికులు ఎవరైనా అన్ని రకాల ఎక్స్ ప్రెస్ రైళ్లలో రిజర్వేషన్ సీట్లను బుక్ చేసుకుని ప్రయాణించే సౌకర్యం ప్రజలకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాటుచేయడంజరిగిందనిస్టేషన్,మాస్టర్,భగీరథ మీనా తెలియజేశారు.

దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని నడిచే అన్ని రకాల ఎక్స్ ప్రెస్ రైళ్లకు రిజర్వేషన్లు సీట్లు ఇటిక్యాల రైల్వే స్టేషన్ లో బుక్ చేసుకుని ప్రయాణికులు గద్వాల కర్నూల్ సిటీ రైల్వే స్టేషన్ల నుండి అయినా ఎక్స్ ప్రెస్ రైళ్లలో ప్రయాణాల కోసం రైళ్లలో రిజర్వేషన్లు చేసుకున్న వారందరూ ప్రయాణాలుకొనసాగించవచ్చని ఇటిక్యాల రైల్వే స్టేషన్ మాస్టర్ భగీరథ మీనా తెలియజేశారు.ఇక్కడనుండిరిజర్వేషన్లు బుక్ చేసుకున్న వారు సమీపంలోని గద్వాల, కర్నూలు రైల్వే స్టేషన్ల నుండి సికిందరాబాద్ ఢిల్లీ బొంబాయి ఇతర పట్టణ ప్రాంతాలకు గుత్తి గుంతకల్ తిరుపతి చెన్నై బెంగళూరు మైసూర్ గోవా మధురై కేరళ విజయవాడ విశాఖపట్నం తదితర పట్టణ ప్రాంతాలకు వెళ్లే అన్ని రకాల ఎక్స్ ప్రెస్ రైళ్ల రిజర్వేషన్ల కోసం ఇటిక్యాల రైల్వే స్టేషన్




లో రిజర్వేషన్లుచేసుకుని ఈ ప్రాంత ప్రజలు రైళ్లలో ప్రయాణాలుచేయవచ్చునని స్టేషన్ మాస్టర్ భగీరథ మీనా న్యూస్ టుడే కు తెలియజేశారు.

దక్షిణమధ్యరైల్వేఅధికారులు ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్నిఈప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకుని ఎక్స్ ప్రెస్ రైళ్లలో రిజర్వేషను సీట్ల ద్వారా ప్రయాణాలు కొనసాగించుకోవచ్చునని ఇటిక్యాల రైల్వే స్టేషన్ మాస్టర్ భగీరథ మీనాఈ ప్రాంతప్రజలకుతెలియజేశారు.

## నిషేధిత సిపిఐ మావోయిస్ట్ దళ సభ్యుల కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించిన జిల్లా పోలీసులు




ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చర్ల పోలీస్ స్టేషన్లో నిషేధిత మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాలలో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆధ్వర్యంలో “ఆపరేషన్ చేయూత” ద్వారా కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిషేధిత సీపిఐ మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ప్రజలను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకొని తమ ఉనికి కోసం,స్వార్ధ ప్రయోజనాల కోసం వారిచేత చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తూ



వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.అభివృద్ధి నిరోధకులుగా మావోయిస్టులు వ్యవహరిస్తున్నారని అన్నారు.మావోయిస్టు పార్టీలోకి వెళ్లి చాలామంది అమాయకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు.వారందరూ తిరిగి జనజీవన స్రవంతిలో కలవడానికి పోలీసు వారు వారి కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమం ద్వారా అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందించడం జరుగుతుందని తెలియజేశారు.జిల్లా నుండి నిషేధిత సిపిఐ పార్టీలో పనిచేస్తున్న దళ సభ్యులంతా లొంగిపోయి ప్రభుత్వం నుంచి వారికి అందే అన్ని రకాల ప్రతిఫలాలను పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి స్పందించి నలుగురు దళ సభ్యుల లొంగుబాటు

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక,మావోయిస్టు పార్టీ అగ్ర నాయకుల వేధింపులు తట్టుకోలేక పోలీసులు ఎదుట లొంగిపోవడం జరిగిందని తెలిపారు.

# యుద్ధోన్ముఖంగా మరోసారి జపాన్!




ప్రతినిధి న్యూస్:

రెండవ ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన జపాన్ మిత్రదేశాల కూటమి నిర్దేశించిన మేరకు మిలిటరీ బదులు ఆత్మరక్షణ దళాలను ఏర్పాటుచేస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించుకుంది. ఇటీవలి కాలంలో అక్కడి పాలకవర్గం తిరిగి మిలిటరీని ఏర్పాటు చేయాలని, రణతత్పర దేశంగా మారాలని, ప్రపంచ రాజకీయాల్లో తనవంతు పెత్తనం చెలాయించాలని చూస్తున్నది. బుధవారం నాడు వాషింగ్టన్ లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్-జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా బలమైన రక్షణ సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలన్న ప్రతిజ్ఞ ఆ దిశలో వేసిన ముందుడుగు, ప్రపంచానికి ప్రమాద ఘంటిక మోగించినట్లుగా భావించాలి. చైనాను అడ్డుకోవటం ఈ దేశాల దీర్ఘకాలిక వ్యూహమే అయినప్పటికీ దాన్ని ఎన్నికల ప్రయోజనాలకు ఉపయోగించుకొనేందుకు కూడా చూస్తున్నారు. జపాన్ ప్రధాని కిషిడా మీద జనంలో తీవ్ర అసంతృప్తి ఉన్నట్లు ఇటీవలి సర్వేలు వెల్లడించాయి. నవంబరులో జరిగే ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ రూపంలో జో బైడెన్ తీవ్ర సవాలును ఎదుర్కొంటున్నాడు. ఈ పూర్వరంగంలో జనం దృష్టిని మళ్లించేందుకు చైనా బూచిని చూపారని కూడా భావిస్తున్నారు. ఆసియా-పసిఫిక్ ప్రాంతం లేదా మరెక్కడైనా యధాతధ స్థితిని మార్చేందుకు బలప్రయోగం లేదా ఒత్తిడి ద్వారా ఎవరైనా ప్రయత్నిస్తే దృఢంగా ఎదుర్కొంటామని ఇరువురు నేతలు అన్నారు.చైనాతో సవాళ్లను ఎదుర్కొనేం దుకు చేస్తున్న కృషిని కొనసాగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఉక్రెయిన్ ఈ రోజు రష్యా దురాక్రమణకు గురైంది రేపు తూర్పు ఆసియా కావచ్చని జపాన్ ప్రధాని ఆరోపించాడు. త్వరలో అమెరికా, జపాన్, బ్రిటన్ మిలిటరీ విన్యాసాలు జరపనున్నాయని, అవి ఏ ఒక్కదేశానికీ వ్యతిరేకం కాదని జో బైడెన్ అన్నాడు. ఒంటరిగా లేదా మరోదేశంతో కలసి ఎవరు సైనిక విన్యాసాలు జరిపినా, వాటిలో భాగంగా ఆయుధ ప్రయోగాలు, ప్రదర్శనలు చేసినా అది బల ప్రదర్శన, కొన్ని దేశాలను భయపెట్టేందుకు తప్ప మరొకటి కాదు. బుధవారం నాడు రెండుదేశాల అధినేతలు చేసిన ప్రకటనలు ఏదో ఆకస్మికంగా చేసినవి కాదు. మరింత దూకుడుగా మిలిటరీ కూటమిని మార్చేందుకు ఏడాది క్రితమే అమెరికా-జపాన్ చేసిన ప్రకటనను జపాన్ కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకించింది. అమెరికా మిలిటరీ కమాండ్ ఆధీనంలో జపాన్ స్వయం రక్షక దళాలను ప్రతిదాడులు చేసేవిగా, ఇతర సామర్ధ్యాలను పెంచేందుకు చూస్తున్నారని, అవసరమైనపుడు శత్రుదేశాలను దెబ్బతీ స్తామని బహిరంగంగా చెప్పటమేనని కూడా పేర్కొన్నది. ఇప్పటివరకు ఉన్న ఇరుదేశాల ఒప్పందానికి ఇది పూర్తి వ్యతిరేకమని కమ్యూనిస్టు పార్టీ చెప్పింది.రెండవ ప్రపంచ యుద్ధం తరువాత తీసుకున్న విధానాన్ని కేవలం ఒక మంత్రివర్గ తీర్మానంతో మార్చి వేస్తున్నారని, పార్లమెంటు ను, దేశ ప్రజలను సంప్రదించలేదని విమర్శించింది. హీరోషిమా, నాగసాకీ ఉదంతాలను చూసిన తరువాత మరోసారి తమ దేశం మిలిటరీ శక్తిగా మారకూడదని, శాంతికి ముప్పుతేకూడదని జపనీయులు భావిస్తున్నారు. తమను చక్రదిగ్బంధనం చేసేందుకే ఇదంతా అని చైనా భావిస్తున్నది.దానికి అనుగుణంగా తన మిలిటరీ శక్తిని అది మెరుగు పరుచుకుంటున్నది. తైవాన్ దీవి చైనాలో అంతర్భాగమే అయినప్పటికీ దాన్ని బలవంతంగా విలీనం చేసుకొనేందుకు అంగీకరించేది లేదని అమెరికా, దాన్ని సమర్ధించే దేశాలు ఒకవైపు పదేపదే చైనాను రెచ్చగొడుతున్నాయి. మరోవైపు దక్షిణ చైనా సముద్రంలోని దీవులను ఆక్రమించుకొనేందుకు చైనా పూనుకున్నదని, నౌకా రవాణా స్వేచ్ఛగా జరిగేందుకు అవరోధాలు సృష్టిస్తున్నదనే ఆరోపణలతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలను సృష్టిస్తున్నాయి. చైనా ఆధీనం లోని కొన్ని దీవులు తమవంటూ ఫిలిప్పైన్స్ ఇటీవల వాటిలో ప్రవేశించేందుకు చూడటం దానిలో భాగమే.ప్రబల అర్ధిక శక్తిగా ఎదుగుతున్న చైనాను దెబ్బతీసేందుకు అమెరికా దీర్ఘకాలంగా పన్నుతున్న వ్యూహాలలో జపాన్ కీలకమైనది. వర్తమాన రాజ్యాంగం ఉనికిలో ఉన్నంత వరకు జపాన్ ఏ మిలిటరీ కూటమిలోనూ చేరేందుకు అవకాశం లేదు. అందుకే పక్కదారులు వెతుకుతున్నారు. జపాన్ మీద అమెరికా రుద్దిన రక్షణ ఒప్పందం పేరుతో అమెరికా మిలిటరీ అక్కడ తిష్టవేసిం ది. చతుష్టయ భద్రతా సంప్రదిం పుల(క్వాడ్) పేరుతో అమెరికా, జపాన్, భారత్, ఆస్ట్రేలి యా ఒక కూటమిగా ఉండగా, ఆస్ట్రేలియా, బ్రిటన్, అమెరికా(అకుస్) మరో కూటమిగా ఏర్పడ్డాయి. దీనిలో జపాన్‌ను చేర్చేందుకు అడ్డదారి వెతుకుతున్నారు. ఈ పరిణామాలన్నీ ఆసియాలో ప్రత్యేకించి తూర్పు ఆసియాలో ఆందోళన కలిగిస్తున్నాయి.

# చంపితే సింహాన్నే చంపుతా

**పిల్లులను, కుక్కలను చంపను**

**రజత్ శర్మ అదాలత్‌లో రేవంత్ వ్యాఖ్యలు**



**హైదరాబాద్,**

తాను పిల్లులను, కుక్కలను చంపనని, చంపితే సింహాన్నే చంపుతానని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండియా టివిలో నిర్వహించే ఫేమస్ టాక్ షో 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం ఢిల్లీకి వెళ్లిన ఆయన ఈ కార్యక్రమంలో పలు విషయాలను పంచుకున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను సిఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. కెసిఆర్ సర్కారు మిమ్మల్ని జైలులో వేసినందుకు రివేంజ్ తీసుకుంటున్నారా అని 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో యాంకర్ రజత్ శర్మ అడిగిన ప్రశ్నకు సిఎం రేవంత్ బదులిస్తూ రివేంజ్ ఇంకా స్టార్టే కాలేదని సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్‌ఎస్ నేతలు తరచూ అంటున్నారు సింహం లోపల ఉంది, బయటకు వస్తుంది అప్పుడు చూడండి అంటున్నారుగా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించగా, రమ్మనండి పిస్టోల్‌తో రెడీగా ఉన్నాం, ఒక్క తూటాతో అయిపోతుందని సిఎం రేవంత్ ఘాటుగా రిప్లై ఇచ్చారు.

## ఫీరద్ కోట బరిలో ఇందిర హంతకుడి తనయుడు

**ఎంపిగా పోటీ చేస్తున్న బియాంత్ సింగ్ కొడుకు**

**చండీఘడ్, :**

పంజాబ్‌లోని ఫరీద్‌కోట్ లోక్‌సభ స్థానం నుంచి సరబ్‌జిత్ సింగ్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగారు. అతడు మాజీ ప్రధాని ఇందిరాగాంధీని హత్య చేసిన బియాంత్ సింగ్ కుమారుడు. అయితే ఈ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా నటుడు కరంజిత్ అన్మోల్, బీజేపీ నుంచి గాయకుడు హన్స్ రాజ్ బరిలో నిలిచారు. గత ఎన్నికల్లో ఈ లోక్ సభ స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొంది. ఇక 2004 లోక్‌సభ ఎన్నికల్లో సరబ్ జిత్ సింగ్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2007లో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో బహదౌర్ స్థానం నుంచి బరిలో దిగి ఓడిపోయారు. అలాగే 2014లో ఫతేగడ్ సాహేబ్ నుంచి పోటీ చేసి ఓటమి పాలైయ్యారు. అయితే అతడి తల్లి బిమల్ కౌర్ 1989లో రోపర్ లోక్‌సభ స్థానం నుంచి ఘన విజయం సాధించారు. 1984, అక్టోబర్ 31న నాటి ప్రధాని ఇందిరాగాంధీని న్యూఢిల్లీలోని ఆమె నివాసంలోనే.. అంగరక్షలు బియాంత్ సింగ్, సత్వంత్ సింగ్ అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఆ బియాంత్ సింగ్ కుమారుడే ఈ సరబ్‌జిత్ సింగ్. పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాలకు జూన్ 1వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి.

## 17న శ్రీరామనవమి శోభాయాత్ర

**అధికారులతో సమీక్షించిన సిపి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్,**

అందరూ కలిసి పనిచేస్తే ఈ నెల 17వ తేదీన శ్రీరామనవమి శోభాయాత్ర విజయవంతం అవుతుందని హైదరాబాద్ నగర సీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. యాత్ర నిర్వహణపై పోలీసులు, వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత ఏడాది జరిగిన పొరపాట్లను ఈసారి పునరావృతం కానివ్వొద్దని సూచించారు. వేడుకల సమయంలో నగరంలో మత సామరస్యం వెల్లివిరిస్తుందని చెప్పారు.సమయం తక్కువగా ఉందని.. అధికారులు సెలవు రోజుల్లో కూడా పని చేయాలని సీపీ విజ్ఞప్తి చేశారు. తాగు నీరు, డ్రైనేజీ సమస్యలు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లపై చెత్త ఉండకుండా చూడాలన్నారు. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, బోనాలు, గణెళిశ్ ఉత్సవాలు, విజయదశమి పండగల నిర్వహణలో హైదరాబాద్‌ను ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. వీలైనంత త్వరగా శోభాయాత్ర ప్రారంభించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకూడదని, ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయకూడదని హెచ్చరించారు.

## ఇప్పటి వరకు రూ.13,33,19,960 నగదును సీజ్

**జిల్లా ఎన్నికల అధికారి రోనాల్ రోస్ వెల్లడి**

**హైదరాబాద్,**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలో భాగంగా గత నెల 16 నుంచి జిల్లాలో ఇప్పటి వరకు రూ.13,33,19,960 నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్ రోస్ తెలిపారు. వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల తనిఖీల్లో నగదుతో పాటు రూ.1,87,98,039ల విలువగల ఇతర వస్తువులు,19,902.7 లీటర్ల అక్రమ మద్యాన్ని సైతం పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా రూ. 2,89,76,740, పోలీస్,ఐటి శాఖ ద్వారా రూ.10,27,63,530,ఎస్ ఎస్ టి బృందాల ద్వారా రూ.15,79,690- నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఇప్పటీ వరకు 153 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు 148 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువుల పై మొత్తం 312 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించడంతోపాటు 205 మంది పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్లు, లైసెన్సు గల 2541 ఆయుధాలను డిపాజిట్ చేసినట్టు రోనాల్ రోస్ తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు పక్కాగా సాగాలి

**ధరలు తగ్గించి, తరుగు పేరుతో మోసం చేస్తే చర్యలు**

**రైతులను మోసం చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం**

**మంచినీటి సరఫరాలో నియంత్రణ పాటించాలి**

**ఎక్కడికక్కడ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి**

**సాగర్ డెడ్ స్టోరేజ్ నుంచి నీటిని పంపింగ్ చేయండి**

**సింగూరు జలాలను కూడా వినియోగించుకోవాలి**

**ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**

**హైదరాబాద్,**

రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో పాఉట, వారిని మోసం చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు, నీటి సరఫరాపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. అధికారులకు పలు కీలక అంశాలపై సూచనలు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే వారిపై కఠినంగా ఉండాలని ఆదేశించారు. కృత్రిమ నీటి కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా గేటెడ్ కమ్యూనిటీలకు ఎక్కువ నీరు.. బస్తీలకు తక్కువ నీరు విడుదల చేసే సిబ్బందిపై నిఘా పెట్టాలని సూచించారు. సింగూరు నుంచి నీటి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో తరుగు తీస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంఎస్పీ కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దని ఆదేశించారు. ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్లపై నిఘా పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆదేశించారు. సీఎంతో పాటు పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరిం చాలని సూచించారు. కొన్నిచోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని సీఎం అన్నారు. అందుకే ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కళ్లాల నుంచి ధాన్యాన్ని నేరుగా మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనం వంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ఏ రోజుకారోజు రాష్ట్ర స్థాయి నుంచి పర్యవేక్షించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పలు జిల్లాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలి. సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. హైదరాబాద్ లో తాగునీటి సరఫరాకు ధోకా లేకుండా చర్యలు తీసుకోవాలి. డిమాండ్ మరింత పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్ కు తెచ్చుకోవాలి. కృష్ణా బేసిన్ లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలన్నారు. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగిస్తామన్నారు. తాగునీటి సరఫరాకు ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల టైమ్ కావటంతో కొన్ని చోట్ల రాజకీయ లబ్ది కోసం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ఎండల దృష్ట్యా రాబోయే రెండు నెలలు మరింత కీలకమని సీఎం అప్రమత్తం చేశారు. గతేడాదితో పోలిస్తే ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజల అవసరాలకు సరిపోవటం లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అప్పటి కంటే భూగర్భ జల మట్టం పడి పోవటంతో ప్రజలు కేవలం నల్లా నీటిపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించి తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సూచించారు.



# జగన్‌కు ఓటు వేయడమంటే మంచిని కొనసాగించడమే

**ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి చేసి చూపా**

**లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించా**

**130 సార్లు బటన్ నొక్కి.. నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశా**

**ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మీ జగన్ అధికారంలోకి రావాలి**

**ఇవి చంద్రబాబు మోసాలకు, ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధం**



**గుంటూరు :**

అబద్ధాల బుర్రకథలతో ఆ ముగ్గురూ వస్తున్నారు..తస్మాత్ జాగ్రత్త

గుంటూరు జిల్లా ఏటుకూరు బైపాస్ సభ వద్ద సీఎం జగన్

గుంటూరు, గతంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏకంగా 2,70,000 కోట్ల రూపాయలు నేరుగా ప్రజల అకౌంట్లలో వేశామని తెలిపారు. లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించామని పేర్కొన్నారు. 130 సార్లు బటన్ నొక్కి.. నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశామన్నారు. ప్రజలు రెండుసార్లు బటన్ నొక్కి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మీ జగన్ మళ్లీ అధికారంలోకి రావాలని అన్నారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 13వ రోజు గుంటూరు జిల్లాలో సాగుతోంది. ఏటుకూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగా సీఎం వైఎస్ జగన్ ప్రసంగించారు. గుంటూరులో మరో ప్రపంచం కనిపిస్తుందన్నారు. ఈ మహాజన సముద్రం చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని తెలిపారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావిస్తూ.. 99 శాతం హామీలు అమలు చేశామని చెప్పారు. 58 నెలలుగా చేస్తున్న అభివృద్ధిని కొనసాగించేలా ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికలు చంద్రబాబు మోసాలకు, ప్రజలకు జరుగుతున్న కురుక్షేత్ర యుద్ధం అని పేర్కొన్నారు. జరుగుతున్న మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమేనా అంటూ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ.. అందరూ అబద్దాలు బుర్రకథలుగా చెబుతున్నారు. ఇదే కూటమి.. 2014లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు. రంగు రంగుల మేనిఫెస్టో ఇంటింటికి పంచి.. హామీలు తుంగలో తొక్కింది కూటమియేనని దుయ్యబట్టారు. చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని హెచ్చరించారు. అలాగే చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమం ఆగిపోవాలని మీరు నిర్ణయం తీసుకున్నట్లేని కూడా హెచ్చరించారు. అదే ముగ్గురు మళ్లీ వస్తున్నారు.. ప్రజలారా జాగ్రత్త అంటూ ప్రసంగం కొనసాగించారు. సింగపూర్‌ను మించి అభివృద్ధి చేస్తామని బాబు చెప్పారు.. కానీ జరిగిందా? అన్నారు. ప్రతి గ్రామానికి ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ అన్నారు.. కానీ ఏర్పాటు చేశారా?అన్నారు. ఇంటింటికీ ఉద్యోగం, నిరుద్యోగ భృతి అన్నారు..కానీ చేశారా? అని అడిగారు. ప్రతీ జిల్లాలో హైటెక్ సిటీ కడతానన్నారు.. కానీ కట్టారా?రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? అని నిలదీశారు. పొదుపు సంఘాల రుణాలురద్దు చేస్తానన్నాడు.. చేశాడా? ఆడబిడ్డ పుడితే రూ. 25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు.. చేశాడా? అర్హులకు మూడు సెంట్ల స్థలం ఇస్తానన్నాడు. ఇచ్చాడా? 10 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ అన్నాడు.. చేశాడా? మళ్లీ అదే ముగ్గురు..కొత్త హామీలతో వస్తున్నారు జాగ్రత్త అని జగన్ అన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటున్నారు నమ్మొద్దు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మీరు నా స్టార్ క్యాంపెయినర్లు మీరే. ఇంటింటికి వెళ్లి బాబు మోసాలను వివరించండి. పథకాలన్నీ కొనసాగాలంటే జగనన్న రావాలని చెప్పండి. వాలంటీర్లు మళ్లీ మీ ఇంటికి రావాలంటే జగనన్న రావాలి. జగన్‌కు ఓటు వేయడమంటే మంచిని కొనసాగించడమేనని పిలుపునిచ్చారు.

